TGTEL/25/A0827
# ప్రజా దివాన్
తెలుగు దినపత్రిక
prajadivvs57@gmail.com

విలేఖరులు కావలెను
అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..
సెల్ : 9000281049
నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

సంపుటి : 3 సంచిక : 236 | బుధవారం 19-08-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ మౌనిక | పేజీలు : 8 వెల 3 /-

# మన స్టాక్‌మార్కెట్‌ను

## కొల్లగొట్టిన జేన్‌స్ట్రీట్‌కు ఊహించని షాక్

- అమెరికా ట్రేడింగ్ సంస్థ జేన్‌స్ట్రీట్‌కు భారీ నష్టం
- హెడ్జ్‌ఫండ్ పెట్టుబడులు దెబ్బతినడంతో జేన్‌స్ట్రీట్‌పై ప్రభావం
- ఒక్క నెలలోనే పోర్ట్‌ఫోలియో విలువలో భారీ పతనం




### శాన్‌డిస్క్, మైక్రాన్ షేర్ల పతనంతో భారీ నష్టాలు

'పొట్టోడిని పొడుగోడు కొడితే.. పొడుగోడిని పోచమ్మ కొట్టిందంట'.. సరిగ్గా ఈ సామెత అమెరికాకు చెందిన ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్ జేన్‌స్ట్రీట్‌కు సరిపోతుందేమో. భారత స్టాక్ మార్కెట్‌ను కొల్లగొట్టి దేశంలో నిషేధం ఎదుర్కొన్న ఈ సంస్థకు.. వాల్‌స్ట్రీట్‌లో తాజాగా గట్టి షాక్ తగిలింది. నేరుగా ఈ కంపెనీ నష్టపోనప్పటికీ.. నమ్మి పెట్టుబడి పెట్టిన ఓ హెడ్జ్‌ఫండ్ భారీగా నష్టపోవడంతో జేన్‌స్ట్రీట్‌కూ భారీగానే నష్టం వాటిల్లింది. వక్రమార్గంలో భారత స్టాక్ మార్కెట్‌ను మోసం చేసిన ఈ సంస్థకు.. ఏడాది తిరగకముందే అంతకు రెండు, మూడింతలు నష్టపోవడం గమనార్హం. ఇంతకీ ఏం జరిగిందంటే? ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పరిశోధకుడైన 24 ఏళ్ల లియోపోల్డ్ ఆస్చెన్‌బ్రెన్నర్ ఆస్చెన్‌బ్రెన్నర్ సిట్యువేషనల్ అవేర్‌నెస్ పేరిట హెడ్జ్ ఫండ్‌ను స్థాపించాడు. 19 ఏళ్లకే కొలంబియా విశ్వవిద్యాలయం నుంచి పట్టభద్రుడైన ఈయన.. గతంలో ఎఫ్‌టీఎక్స్, ఓపెన్‌ఏఐలలో పనిచేశాడు. అయితే, సెమీకండక్టర్ షేర్లపై సిట్యువేషనల్ అవేర్‌నెస్ పెట్టిన పెట్టుబడులు బెడిసికొట్టడంతో ఈ సంస్థ తీవ్ర సంక్షోభంలో పడింది.

## కొబ్బరి రైతులకు అండగా ప్రభుత్వం



2లో

- ప్రతి మొక్కకు రూ.1,000 సాయం
- కాలువల పూడికతీతతో సమస్యకు పరిష్కారం
- కొబ్బరి తోటల్లో అంతర పంటలు
- శాసనసభలో మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడి








### వాట్సప్‌లో గంజాయి ఆర్డర్లు తీసుకుని సప్లై చేస్తున్న ముఠాను తెలంగాణ ఈగల్ పోలీసులు పట్టుకున్నారు.

హైదరాబాద్: వాట్సప్‌లో గంజాయి ఆర్డర్లు తీసుకుని సప్లై చేస్తున్న ముఠాను తెలంగాణ ఈగల్ పోలీసులు పట్టుకున్నారు. ఒడిశాలో ఐదుగురు డ్రగ్ కింగ్‌పిన్‌లను అరెస్ట్ చేశారు. పోలీసులు ఏకకాలంలో 188 ప్రాంతాల్లో సోదాలు చేశారు. పట్టుబడిన గంజాయి వినియోగదారుల్లో ఏడుగురు విద్యార్థులు ఉన్నారు. గంజాయి ఆర్డర్ పెట్టిన వారిలో 100 మందికి డ్రగ్ టెస్టులు చేయగా, 80 మందికి పాజిటివ్‌గా తేలింది. 36 గంటల నాన్‌స్టాప్ ఆపరేషన్‌తో భారీ డ్రగ్ నెట్‌వర్క్‌ను పోలీసులు ఛేదించారు. గంజాయి వినియోగదారులు ఫోన్‌పేలో చెల్లింపులు చేసినట్లు విచారణలో తేలింది. నిందితులు గూగుల్‌మ్యాప్ లోకేషన్ ద్వారా డెడ్‌డ్రాప్ పద్ధతితో డ్రగ్స్ సరఫరా చేసినట్లు పోలీసులు గుర్తించారు. నిందితుల్లో ఓ బాలుడు ఉండడంతో నోటీసులు ఇచ్చారు.



2లో

## బీసీలకు రాజకీయ అధికారం చారిత్రాత్మకం

- స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు
- బీసీలు కూటమి ప్రభుత్వానికి వెన్నెముక
- జెండా మోసిన కార్యకర్తలకే అధికార బాధ్యతలు
- హర్షం వ్యక్తం చేసిన హోంమంత్రి వంగలపూడి అనిత

## ఎన్నికల సంఘం నిర్దాక్షిణ్యంగా ఓట్లు తొలగించింది:

హైదరాబాద్: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) పేరుతో ఎన్నికల సంఘం తెలంగాణలో నిర్దాక్షిణ్యంగా ఓట్లు తొలగించిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. సర్ ముసాయిదా జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన నేపథ్యంలో గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడారు. "హైదరాబాద్‌లో బీఎల్‌వోలు ఎవరి ఇంటికీ వెళ్లలేదు.

పేజీ 2లో ▶



## శంషాబాద్-భోగాపురం విమానానికి బాంబు బెదిరింపు




హైదరాబాద్: శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. శంషాబాద్ నుంచి భోగాపురం వెళ్లే విమానానికి బెదిరింపు రావడంతో సీఐఎస్ఎఫ్ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఎయిర్‌పోర్టులో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. మరోవైపు బాంబు బెదిరింపు మెయిల్‌పై నిఘా వర్గాలు ఆరా తీస్తున్నాయి.

### స్థానిక సంస్థల్లో బీసీలకు భారీగా రిజర్వేషన్లు

# బీసీ సాధికారతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది



శాసనసభలో చారిత్రాత్మక ప్రకటన చేసిన ముఖ్యమంత్రి

- గ్రామీణ స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు
- పట్టణ స్థానిక సంస్థల్లో 33.33 శాతం కోటా అమలు
- రాష్ట్రవ్యాప్తంగా 28 జిల్లాలకూ జెడ్పీల ఏర్పాటు
- మేయర్లు, మున్సిపల్ చైర్మన్లకు ప్రత్యక్ష ఎన్నికలు
- బీసీ సాధికారతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- చట్టబద్ధంగా రిజర్వేషన్ల పెంపు నిర్ణయం తీసుకున్నాం
- గత ప్రభుత్వం బీసీలకు తీరని అన్యాయం చేసింది



**అమరావతి, ఆగస్టు 18 :** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల పెంపుపై కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. కూటమి ప్రభుత్వం సామాజిక న్యాయానికి, బీసీ సాధికారతకు పూర్తిగా కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంత స్థానిక సంస్థల్లో 34 శాతం, పట్టణ స్థానిక సంస్థల్లో 33.33 శాతం మేర రిజర్వేషన్లను బీసీలకు కల్పించనున్నట్లు అసెంబ్లీలో వెల్లడించారు. ఉమ్మడి రాష్ట్రంలో పంచాయతీరాజ్ చట్టం ప్రకారం గతంలో 34 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ ప్రతిపాదనను శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరారు.

**ప్రత్యక్ష ఎన్నికలు, 28 జెడ్పీల ఏర్పాటు**

సుస్థిర పాలన అందించేందుకు పట్టణ స్థానిక సంస్థల్లో మేయర్లు, మున్సిపల్ చైర్మన్లను ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎన్నుకుంటామని ముఖ్యమంత్రి తెలిపారు. పరిపాలనా సౌలభ్యం కోసం రాష్ట్రవ్యాప్తంగా 28 జిల్లా ప్రజా పరిషత్‌లను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. 16వ ఆర్థిక సంఘం నుంచి రావాల్సిన నిధులు సద్వినియోగం కావాలంటే స్థానిక సంస్థల ఎన్నికలు త్వరగా నిర్వహించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

**ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక బీసీలే**

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను, గ్రామీణ వికాసాన్ని, చేతివృత్తులను నిలబెట్టింది బీసీ సమాజమేనని కొనియాడారు. వారి నైపుణ్యానికి సాంకేతికతను జోడించి ప్రపంచ స్థాయికి తీసుకెళ్తామని తెలిపారు. బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలను బలోపేతం చేసి నాణ్యమైన విద్యను అందిస్తామన్నారు. విద్య, ఉపాధి, వ్యాపారం, రాజకీయ ప్రాతినిధ్యం ద్వారా అన్ని రంగాల్లో వెనుకబడిన వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తామని స్పష్టం చేశారు. సమాజంలో చివరి వ్యక్తిని అభివృద్ధి పథంలోకి తేవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

పేజీ 2లో ▶

## వందేమాతరం.. అప్పుడు బ్రిటీషర్లు..

### ఇప్పుడు కాంగ్రెస్ భయపడుతోంది: బండి సంజయ్



- వందేమాతరం ఆలపించకుండా అడ్డుకోవడం దురదృష్టకరం
- వందేమాతరాన్ని చూసి బ్రిటీషర్లు భయపడ్డారు
- ఇప్పుడు కాంగ్రెస్ భయపడుతోంది: బండి సంజయ్
- కాంగ్రెస్, ఎంఐఎం మాత్రమే వందేమాతరాన్ని వ్యతిరేకిస్తున్నాయి
- రెండు పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలి

హైదరాబాద్: కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, ఖర్గే తీరుపై ప్రతి భారతీయుడు ఆశ్చర్యానికి లోనవుతున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. స్వాతంత్ర్య వేడుకల్లో వందేమాతరం ఆలపించకుండా అడ్డుకోవడం దురదృష్టకరమన్నారు. వందేమాతరం ఆలపించడాన్ని చూసి ఒకప్పుడు బ్రిటీష్ వాళ్లు భయపడ్డారని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ భయపడుతోందని ఎద్దేవా చేశారు. బ్రిటీష్ వాళ్లకు, కాంగ్రెస్ నాయకులకు మధ్య తేడా కనిపించడం లేదన్నారు. ఈ దేశంలో కాంగ్రెస్, ఎంఐఎం మాత్రమే వందేమాతరాన్ని వ్యతిరేకిస్తున్నాయని.. ఆ రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలన్నారు.

ప్రజా దివాన్ తెలుగు దినపత్రిక
19-08-2026

# సంపాదకీయం

## ఏఐతో ముప్పు మన జ్ఞానానికి కాదు..!

మనిషికి ఒక గొప్ప చెత్త లక్షణం ఉంది. తను ఒకటి సృష్టిస్తాడు. దానికే భయపడతాడు. దాన్ని నిర్మూలించాలనుకుంటాడు. దానికే బానిసవుతాడు. మనిషిది విజయాల చరిత్ర కాదు. భయాల చరిత్ర. నిప్పును, యంత్రాన్ని, కరెంటును, టెలిఫోన్‌ను, కంప్యూటర్‌ను, మొబైల్ ఫోన్‌ను, రోబోను చూసి భయపడ్డాడు. ఇప్పుడు ఏఐని చూసి భయపడుతున్నాడు.

ప్రతి కొత్త ఆవిష్కరణ మనిషిని అనివార్యంగా అభద్రతలోకే నెట్టింది. ఇది వచ్చాక నేను ఏమవుతాను? అని ప్రతిసారీ మనిషి భయం. కానీ విచిత్రమేమిటంటే కొన్ని వేల సంవత్సరాలుగా ఆ ప్రశ్న పదే పదే అడుగుతూనే మనిషి ఇంకా అదే వలయంలో చిక్కుకున్నాడు. మారింది అతని పని, పనిముట్టు, వేగం, జీవన విధానం. కానీ మనిషి ఏ దశలోనూ ధ్వంసం కాలేదు. ముద్రణ యంత్రం, రైలు, విద్యుత్తు, ఫోటోగ్రఫీ, సినిమా, ఏటీఎం, ఇంటర్నెట్, గూగుల్, స్మార్ట్ ఫోన్, ఏఐ వరకూ ప్రతి దశలో అదే భయం.

ఏఐ గురించిన చాలా భయాలు మనకు వినపడుతున్నాయి. అయితే, అనవసరంగా తీవ్రంగా భయపడుతున్నారు. నిజంగా భయపడాల్సిన కోణం అది తాగుతున్న నీరు గురించి. ఏఐ నీటి వాడకం పర్యావరణానికి చేయబోతున్న ముప్పు గురించి. అది సర్వర్లను చల్లబరచడానికి తాగుతున్న నీళ్ల క్వాంటిటీ గురించి భయపడాలి. కొన్ని లక్షల టీఎంసీల నీరు ఏఐ తాగేస్తోందన్నది చాలామందికి తెలియని నిజం. ఆ నీళు లేకుంటే ఏఐ సమాధానాలు చెప్పలేదన్నదీ నిజం. అయితే ఆ నీళ్ల వినియోగం వల్ల వచ్చే ముప్పు ఎంత, దానికి పరిష్కారం ఏమిటి?

నిజానికి ఏఐ నీటిని తాగడం సమస్యేనా? మనిషి తాగే నీటినే ఏఐకి ఇవ్వాల్సి వచ్చే విధంగా దాన్ని నిర్మిస్తే అది సమస్య కాదా? సముద్రంలోని ఉప్పు నీటిని ఈ చల్ల బరచడానికి వాడడం సాధ్యమా అనే విషయాల గురించి ఆలోచించాలి. తాగు నీరు కాకుండా, భూజలం కాకుండా ఏ నీటిని సర్వర్ల కోసం వాడాలి అనేది తెలుసుకోవల్సిందీ తేల్చాల్సిందీ మనిషే. సాంకేతికతకు దాహం ఉండదు. దాన్ని ఎక్కడ నిర్మించాలి, ఏ నీటితో చల్లబరచాలి, మనిషి అవసరానికి ఎంత ప్రాధాన్యం ఇవ్వాలి అనేది నిర్ణయించేది మనిషే. అంటే ఏఐ నుంచి వచ్చే ముప్పు కూడా చివరికి ఏఐ తెలివిలో కాదు, మనిషి తీసుకునే తెలివి తక్కువ నిర్ణయాల్లో ఉందనమాట!

ఇక ఏఐ గురించిన మనిషి ఇంకో భయం దాని జ్ఞానం. అయితే భయాన్ని జయించడం అంటే దాన్ని నాశనం చేయడం కాదు, అర్థం చేసుకోవడం. నిప్పు మనిషి మొదటి భయం, మొదటి స్నేహితుడు కూడా. మొదట దాన్నుంచి పారిపోయాడు. తర్వాత అర్థం చేసుకున్నాడు. చివరకు అదే నిప్పుతో ఆహారం వండుకున్నాడు, చలిని తరిమాడు, చీకటిని జయించాడు. చక్రం మనిషి కాళ్లకు సవాలుగా వచ్చింది. కానీ కాళ్లను నిరుపయోగం చేయలేదు. చేరలేని దూరాలకు తీసుకెళ్లింది. యంత్రానికి వేగం ఉండొచ్చు, గమ్యం మాత్రం మనిషిదే. పారిశ్రామిక విప్లవంతో యంత్రాలు వచ్చాక ఉద్యోగాలు పోతాయని కార్మికులు భయపడ్డారు. ాబసనఅవం యంత్రాలను ధ్వంసం చేశారు. వారి భయం యంత్రాల మీద మాత్రమే కాదు. జీవనోపాధి కోల్పోతామన్న ఆందోళన మీద.

ఇప్పుడు ఏఐ విషయంలోనూ అదే ప్రశ్న-- మా ఉద్యోగాలేమవుతాయి అని. చరిత్ర చెప్పేది మాత్రం స్పష్టం. కొన్ని పనులు పోతాయి, కొత్త పనులు పుడతాయి. ప్రొక్లెయిన్ వందమంది పని ఒక్క యంత్రంతో చేసింది. కానీ అదే యాంత్రీకరణ రోడ్లు, కాలువలు, ఆనకట్టలు, భారీ నిర్మాణాలను వేగవంతం చేసింది. యంత్రం మనిషిని అవమానించలేదు. అతని కఠిన శ్రమను తగ్గించింది. రాత వచ్చినప్పుడు జ్ఞాపకశక్తి తగ్గిపోతుందని భయపడ్డారు. ఇప్పుడు గూగుల్, స్మార్ట్ ఫోన్, ఏఐ గురించి కూడా అదే భయం. వ్యంగ్యం ఏమిటంటే రాత జ్ఞాపకశక్తిని దెబ్బతీస్తుందని చెప్పిన మాట కూడా మనకు రాత ద్వారానే తెలిసింది. టెలిఫోన్ సంబంధాలను చంపుతుందని అనుకున్నాం. కానీ అది దూరాన్ని చంపింది. కంప్యూటర్ ఉద్యోగాలను మింగేస్తుందని భయపడ్డాం. కొన్ని ఉద్యోగాలు తగ్గాయి, కానీ సాఫ్ట్‌వేర్, డేటా, డిజిటల్ వ్యాపారాల వంటి కొత్త ప్రపంచాలు పుట్టాయి. ప్రతి కొత్త సాంకేతికత ముందూ మనిషి మొదట భయపడ్డాడు. తర్వాత దాన్ని అర్థం చేసుకున్నాడు. చివరకు తన సాధనంగా మార్చుకున్నాడు. ఏఐ కూడా ఆ చరిత్రలో మరో అధ్యాయం మాత్రమే.

ఏఐ ఇప్పుడు మన ముందున్న కొత్త భయం. ఇది పాత వస్తువుల కంటే కొంచెం భిన్నంగా కనిపిస్తోంది. ఎందుకంటే పాత యంత్రాలు ప్రధానంగా మనిషి శరీరానికి పోటీ. ఏఐ మాత్రం మనిషి మెదడుకు పోటీ. ఇది మనిషికి కొత్త అనుభవం. అందుకే ఎక్కువ భయం. ఏఐ రచన చేస్తోంది. బొమ్మ గీస్తోంది. సంగీతం స్వరపరుస్తోంది. కోడ్ రాస్తోంది. భాషలు అనువదిస్తోంది. రోగ నిర్ధారణలో సహాయపడుతోంది. డేటాను విశ్లేషిస్తోంది. మనిషితో సంభాషిస్తోంది. అందుకే ఈసారి ప్రశ్న మరింత భయపెట్టేదిగా ఉంది. యంత్రం ఆలోచించగలిగితే మనిషి ఎందుకు? అనేది తాజా ప్రశ్న. అయితే తెలివి ఒక్కటే మనిషిని మనిషిగా చేయలేదు. ఏఐ సమాధానం తెలుసుకుంటుంది. మనిషికి ప్రశ్న తడుతుంది.

ఒక ఏఐ లక్షల పుస్తకాల్లోని సమాచారాన్ని ప్రాసెస్ చేయగలదు. కానీ నేను ఎవరు అని మొదట అడిగింది యంత్రం కాదు, మనిషి. నక్షత్రాలను లెక్కపెట్టే కంప్యూటర్ ఉండొచ్చు. కానీ రాత్రి ఆకాశాన్ని చూసి అక్కడ ఇంకెవరైనా ఉన్నారా? అని ఆశ్చర్యపోయింది మనిషి. ఏఐ చెత్తదో డొక్కుదో ప్రేమ కవిత రాయగలదు. కానీ ప్రేమించిన మనిషి కోసం రాత్రంతా నిద్రపోకుండా ఎదురుచూడదు. విరహగీతం తయారు చేయగలదు. విరహాన్ని అనుభవించదు. సమాచారం అనుభవం కాదు. లెక్కించడం జీవించడం కాదు. సమాధానం చెప్పడం జ్ఞానం కాదు. మరి ఈ కోణంలో ఏఐ ప్రమాదం కాదా? అంటే కాదనలేం. ఏఐతో ఉద్యోగాలు మారవచ్చు. కొన్ని ఉద్యోగాలు తగ్గవచ్చు. నకిలీ సమాచారం, మోసాలు, పర్యవేక్షణ, అధికార కేంద్రీకరణ, సృజనాత్మక హక్కులు వంటి తీవ్రమైన సమస్యలు రావచ్చు. అందువల్ల ఏఐ గురించి ప్రశ్నించాలి. చట్టాలు కావాలి. నైతిక పరిమితులు కావాలి. నియంత్రణ కావాలి. కానీ భయం వల్ల దాన్ని తిరస్కరించడం పరిష్కారం కాదు.

ఒకప్పుడు యంత్రాలను పగలగొట్టడం వల్ల పారిశ్రామిక విప్లవం ఆగలేదు. ఏఐని తిడితే ఏఐ ఆగదు. దాన్ని అర్థం చేసుకోవాలి. దాని మీద అధికారం ఎవరిదో ప్రశ్నించాలి. దాని ప్రయోజనాలు కొద్దిమంది కంపెనీలకే కాక సమాజానికి ఎలా అందాలో నిర్ణయించాలి. మనిషి పని పోకుండా మాత్రమే కాదు, మనిషి గౌరవం పోకుండా చూసుకోవాలి. ఎందుకంటే యంత్రానికి ఒక పరిమితి ఉంది. ప్రొక్లెయిన్ కొండను తవ్వగలదు. కానీ ఆ కొండను తవ్వాలా వద్దా అని నిర్ణయించాల్సింది మనిషే. కంప్యూటర్ కోట్ల లెక్కలు చేయగలదు. కానీ ఏ లెక్క న్యాయమైనదో నిర్ణయించాల్సింది మనిషే. రోబో తుపాకీ పేల్చగలదు. కానీ ఎవరి మీద తుపాకీ ఎత్తకూడదో చెప్పాల్సింది మనిషే. ఏఐ ఒక తీర్పుకు అవసరమైన సమాచారాన్ని విశ్లేషించగలదు. కానీ న్యాయం అంటే ఏమిటి? అనే ప్రశ్నకు సమాజం సమాధానం చెప్పాలి. ఇక్కడే మనిషి ఆధిక్యం ఉంది. అది ఐక్యూలో కాదు. వేగంలో కాదు. జ్ఞాపకశక్తిలో కాదు. లెక్కల్లో కాదు. విలువలను సృష్టించగలగడంలో ఉంది.

అందుకే ఏఐ యుగంలో మనిషి అడగాల్సిన ప్రశ్న 'ఏఐ మనిషిని మించిపోతుందా?' అని కాదు. ఏఐని ఉపయోగించి మనల్ని మనం ఎంత మెరుగుపరుచుకుంటాం? అన్నది. ఎందుకంటే నిప్పు గొప్పది కాదు. దాన్ని అదుపులోకి తెచ్చిన మనిషి గొప్పవాడు. చక్రం గొప్పది కాదు. దానికి గమ్యం ఇచ్చిన మనిషి గొప్పవాడు. యంత్రం గొప్పది కాదు. దానికి పని చెప్పిన మనిషి గొప్పవాడు. కంప్యూటర్ గొప్పది కాదు. దానికి భాష నేర్పిన మనిషి గొప్పవాడు. ఏఐ శ్రీశ్రీని తయారు చేయలేదు, డావిన్సీని పుట్టించలేదు. మనిషి కంటే తెలివైన యంత్రం ఉంటుంది, మనిషి కంటే గొప్ప యంత్రం ఉండదు. తన తెలివిలోంచి తనకే పోటీ అయ్యే మరో తెలివిని సృష్టించగలిగిన మనిషే గొప్పవాడు.

బహుశా మానవ నాగరికత మొత్తాన్ని ఒక్క వాక్యంలో చెప్పాలంటే 'మనిషి ప్రతి కొత్త శక్తిని చూసి మొదట భయపడ్డాడు. తర్వాత దాన్ని తన పనిముట్టుగా

## ఎన్నికల సంఘం నిర్దాక్షిణ్యంగా ఓట్లు తొలగించింది:

మొదటిపేజీ తరువాయి

పేదలు, వలస కూలీల ఓట్లనే ఎక్కువగా తొలగించారు. 2002 నాటి ఓటర్ల జాబితా ఎంతమందికి అందుబాటులో ఉంది?కేంద్ర ప్రభుత్వం సీబీఐ, ఈడీలాగే ఎన్నికల సంఘాన్ని కూడా తన జేబు సంస్థగా మార్చుకుంది. 2002 నాటి ఓటర్ల జాబితాతో ముడిపెట్టకుండా పౌరులకు ఓటు హక్కు కల్పించాలి. రాష్ట్రంలో అకారణంగా 73 లక్షల ఓట్లను ఎన్నికల సంఘం తొలగించింది. మొత్తంగా 92 లక్షల ఓట్లను ప్రశ్నార్థకం చేసింది. డీలిమిటేషన్, పోలింగ్ కేంద్రాల మార్పు వల్ల 2002 నాటి వివరాలు సరిగా లేవు. లక్షల మంది ఓట్లు తొలగించి ప్రజాస్వామ్య దేశమంటే ఎలా?" అని మహేశ్‌కుమార్‌గౌడ్ ప్రశ్నించారు.

## బహుజనుల నుంచి పుట్టుకొచ్చిన వీరుడు సర్వాయి పాపన్న: రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: బహుజనుల నుంచి పుట్టుకొచ్చిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ట్యాంక్‌బండ్ వద్ద ఆయన విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రేవంత్ మాట్లాడారు. అమరవీరుల స్థూపానికి ఉన్న ప్రాధాన్యతే సర్వాయి పాపన్న విగ్రహానికీ లభించాలని.. అది నిత్యం స్ఫూర్తిని నింపేలా ఉండాలన్నారు.

"సర్వాయి పాపన్న విగ్రహం పెట్టాలని గీత కార్మికులు తాపత్రయపడ్డారు. ట్యాంక్‌బండ్‌పై స్థలాన్ని నేనే సూచించాను. ఇక్కడ టూరిజం కార్యాలయం ఉండేది. విగ్రహం కోసం ఖాళీ చేయించా. ట్యాంక్‌బండ్‌కు పర్యాటకులు ఎవరొచ్చినా పాపన్న విగ్రహం కనిపించేలా స్థలం ఎంపిక చేశాం. సర్వాయి పాపన్న గాథను బ్రిటీష్ లైబ్రరీలో పెట్టారు. ఆయన పోరాటం అద్భుతం.

ప్రజాపాలనలో సామాజిక న్యాయం, సమాన అవకాశాలు ఉన్నాయి. ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం మాది. 2029లోనూ మేమే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం. నేత, గీత కార్మికులకు పింఛను ఇవ్వాలని ఆదేశించాం. ప్రజా ప్రభుత్వంపై బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తోంది. అక్రమ సంపాదనతో సోషల్ మీడియాలో ఆరోపణలు చేస్తోంది"అని రేవంత్ అన్నారు.

## పోలీసుల క్రూరత్వాన్ని ప్రశంసించాలా?: రాహుల్ గాంధీ

దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద విద్యార్థుల నిరసనల సమయంలో ఏ ఒక్కరికీ హాని జరగలేదని, వాస్తవానికి దిల్లీ పోలీసులను ప్రశంసించాలంటూ కేంద్రమంత్రి కిరణ్ రిజిజు



చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా ఖండించారు. దేశ విద్యార్థులతో అవాస్తవాలు చెప్పొద్దని.. వారికి కళ్లు, జ్ఞాపకశక్తి ఉన్నాయంటూ 'ఎక్స్' వేదికగా మండిపడ్డారు. "దిల్లీ పోలీసులను ప్రశంసించాలని మోదీ ప్రభుత్వంలోని ఒక మంత్రి అంటున్నారు. పార్లమెంటు సమీపంలో శాంతియుతంగా ఉన్న విద్యార్థులపై పెల్లెట్ గన్‌లతో కాల్పులు జరిపారు. మేకులతో కూడిన లాఠీలతో కొట్టారు. ఈ క్రూరత్వాన్ని ప్రశంసించాలా? గాయపడిన విద్యార్థులను నేను స్వయంగా కలిశాను. ఏం జరిగిందో దేశమంతా చూసింది. ఇటీవల పార్లమెంటు సమావేశాల సమయంలో కేంద్రమంత్రి అమిత్ షా కనిపించలేదు. ప్రధాని ఇప్పటివరకూ విద్యార్థులకు క్షమాపణ చెప్పలేదు. వారు తమ తప్పులను అంగీకరించరు. దేశ యువతకు అబద్ధాలు చెప్పకండి. వారికి కళ్లతోపాటు జ్ఞాపకశక్తి కూడా ఉంది" అని రాహుల్ విమర్శించారు.

**రిజిజు ఏమన్నారంటే?**

"జంతర్‌మంతర్ వద్ద నిరసనల సమయంలో ఎవరికీ ఏమీ కాలేదు. ఈ ప్రదర్శనలో వేలాది మంది పాల్గొన్నారు. విద్యార్థుల ముసుగులో ఎంతో మంది నేరగాళ్లు చొరబడ్డారు. ఆప్, సమాజ్‌వాదీ పార్టీలకు చెందిన వారు, ఇతరులు కూడా వచ్చి.. హింసను ప్రేరేపించారు. అయినప్పటికీ, ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. కాంగ్రెస్ హయాంలో జరిగిన ఇలాంటి ఉద్యమాల్లో అనేక మంది మరణించారు. కానీ, దిల్లీలో ఇంతటి భారీ నిరసనల సమయంలోనూ పోలీసులు ఒక్క లాఠీని కూడా ఉపయోగించలేదు. పార్లమెంటు వైపు దూసుకెళ్లినప్పుడు మాత్రమే అడ్డుకున్నారు. ఈ విషయంలో దిల్లీ పోలీసులను ప్రశంసించాలి" అని ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కిరణ్ రిజిజు చేసిన వ్యాఖ్యలపై రాహుల్ పైవిధంగా స్పందించారు.

## 'సర్' ప్రక్రియలో ఎటువంటి లోపాలకు తావుండొద్దు: కలెక్టర్



విజయనగరం రూరల్: ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా డెంకాడ మండల తహసీల్దార్ కార్యాలయం, పెదతాడివాడ సచివాలయాన్ని కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయం పరిధిలోని నాలుగు పోలింగ్ స్టేషన్ల పరిధిలో జారీ చేసిన నోటీసులకు సంబంధించి నిర్వహిస్తున్న హియరింగ్ ప్రక్రియను పరిశీలించారు. హియరింగ్‌కు హాజరైన వ్యక్తులతో ముఖాముఖిగా మాట్లాడి, వారి అభ్యంతరాలు, వివరాలను తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత అధికారులు, సిబ్బందితో మాట్లాడి పెండింగ్‌లో ఉన్న అంశాలను పరిశీలించారు. నిబంధనల మేరకు హియరింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి, ప్రతి కేసును సమగ్రంగా పరిశీలించిన అనంతరం త్వరితగతిన పరిష్కార చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సర్ ప్రక్రియలో ఎటువంటి లోపాలకు తావులేకుండా, అర్హులైన ప్రతి ఓటరు వివరాలు సక్రమంగా ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు.

## మన స్టాక్‌మార్కెట్‌ను కొల్లగొట్టిన జేన్‌స్ట్రీట్‌కు ఊహించని షాక్

మొదటిపేజీ తరువాయి

దీంతో ఈ హెడ్జ్ ఫండ్‌లో పెట్టుబడులు కలిగిన జేన్‌స్ట్రీట్‌కూ భారీగా నష్టం వాటిల్లింది.

ఏం జరిగింది?

సిట్యువేషనల్ అవేర్‌నెస్ సంస్థ జూన్ నెలలో శాన్‌డిస్క్‌లో 5.7 బిలియన్ డాలర్లు, మైక్రాన్ టెక్నాలజీలో 5.6 బిలియన్ డాలర్లు చొప్పున పెట్టుబడులు పెట్టింది. జులైలో శాన్‌డిస్క్ షేర్లు 47 శాతం, మైక్రాన్ షేర్లు 29 శాతం మేర కుప్పకూలాయి. దీంతో కేవలం ఒక్క నెలలోనే పోర్ట్‌ఫోలియో విలువ దాదాపు 67 శాతం ఆవిరైంది. కంపెనీ పోర్ట్‌ఫోలియోలో దాదాపు 10 శాతం వాటా కలిగిన బ్లూమ్ ఎనర్జీ షేర్లు కూడా అదే నెలలో 31 శాతం పడిపోయాయి. టీఎస్ఎంసీ, నెబియస్ షేర్లలో పెట్టిన పెట్టుబడులు కూడా నష్టాలను మిగిల్చాయి. ఫలితంగా 45 బిలియన్లుగా ఉన్న ఫండ్ విలువ దాదాపు 10 బిలియన్ డాలర్లకు పడిపోయింది. ఈ పతనం కారణంగా వాల్ స్ట్రీట్ ట్రేడింగ్ సంస్థ జేన్ స్ట్రీట్ దాదాపు 15 బిలియన్ డాలర్లు నష్టపోయినట్లు తెలిసింది. అంటే భారత కరెన్సీ ప్రకారం సుమారు రూ.1.25 లక్షల కోట్లకు పైమాటే.

**ఇదీ జేన్ స్ట్రీట్ కథ**

మన స్టాక్‌మార్కెట్‌లో చట్టవ్యతిరేక విధానాల ద్వారా, అక్రమంగా రూ.వేల కోట్లు ఆర్జించినట్లు తేలడంతో గతేడాది జులైలో మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ నిషేధం విధించింది. స్టాక్‌మార్కెట్లో ఇండెక్స్ (ఆయా రంగాల సూచీ) ధరలను ప్రభావితం చేసి, మదుపరుల సొమ్మును ఈ సంస్థ కొల్లగొట్టింది. దాదాపు రూ.44,358 కోట్లు అక్రమంగా ఆర్జించినట్లు సెబీ నిర్ధారించింది. కొన్నింట్లో వచ్చిన నష్టాలను మినహాయిస్తే నికరంగా రూ.36,671 కోట్లు అక్రమంగా ఆర్జించినట్లు గుర్తించింది. దీంతో రూ.4,843 కోట్లు జరిమానాగా చెల్లించాలని సెబీ ఆదేశించింది. ఈ పరిణామం జరిగిన ఏడాది తర్వాత జేన్‌స్ట్రీట్‌కు తన పెట్టుబడుల రూపంలో భారీ మొత్తంలో నష్టం వాటిల్లడం కొసమెరుపు.

## స్థానిక సంస్థల్లో బీసీలకు భారీగా రిజర్వేషన్లు

మొదటిపేజీ తరువాయి

**గ్రామస్థాయి నుంచి ఉన్నత నాయకత్వం**

గతంలో ఎన్టీఆర్ స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించగా, అనంతరం తమ హయాంలో వాటిని మరింత పెంచినట్లు వివరించారు. దీనివల్ల ఎర్రన్నాయుడు, కేఈ కృష్ణమూర్తి, యనమల, దేవేందర్ గౌడ్, అయ్యన్న పాత్రుడు వంటి నాయకులు ఎదిగారని గుర్తుచేశారు. స్థానిక సంస్థల ద్వారా క్షేత్రస్థాయి కార్యకర్తలు చట్టసభలకు ఎదిగేలా ప్రోత్సాహం అందిస్తున్నామని చెప్పారు. పంచాయతీల నుంచి కేంద్ర స్థాయి వరకు బీసీలకు ప్రాధాన్యం ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

**గత ప్రభుత్వ విధానాలపై విమర్శలు**

గత పాలకులు స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించి తీవ్ర ద్రోహం చేశారని ముఖ్యమంత్రి విమర్శించారు. దీనివల్ల దాదాపు 16,800 మంది బీసీ ప్రతినిధులు రాజకీయ అవకాశాలను కోల్పోయారని తెలిపారు. బీసీ నేతలను వేధించడమే కాకుండా, వారి అభ్యున్నతిని అడ్డుకున్నారని ఆరోపించారు. కార్పొరేషన్లు ఏర్పాటు చేసినా కనీస వసతులు కల్పించకుండా నిర్లక్ష్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

**ప్రజల ముందు దోషులుగా మిగిలిపోతారు**

రిజర్వేషన్ల పెంపు విషయంలో కొందరు న్యాయస్థానాలను ఆశ్రయించి అడ్డంకులు సృష్టించే ప్రమాదం ఉందని సీఎం హెచ్చరించారు. ప్రజా సంక్షేమానికి ఆటంకం కలిగించే వారు ప్రజల ముందు దోషులుగా మిగిలిపోతారని పేర్కొన్నారు. రాజ్యాంగ పరిధిలో, చట్టబద్ధంగా సామాజిక న్యాయాన్ని అమలు చేయడమే తమ ప్రభుత్వ విధానమని పునరుద్ఘాటించారు. బీసీల సంక్షేమం, రాజకీయ సాధికారత విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదని తేల్చిచెప్పారు.

**ప్రజాప్రతినిధుల కృతజ్ఞతలు**

ముఖ్యమంత్రి ప్రకటన పట్ల అసెంబ్లీలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. బీసీ రిజర్వేషన్ల పెంపునకు సంబంధించి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు మంత్రులు, శాసనసభ్యులు ముఖ్యమంత్రికి అసెంబ్లీ సమావేశ మందిరంలో కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం ద్వారా వెనుకబడిన వర్గాలకు రాజకీయంగా విశేష ప్రాధాన్యం లభిస్తుందని పలువురు ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## కొబ్బరి రైతులకు అండగా ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి

**అమరావతి, ఆగష్టు 18 :**

కోనసీమ కొబ్బరి రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. దెబ్బతిన్న ప్రతి చెట్టు స్థానంలో కొత్త మొక్క నాటేందుకు రూ.1,000 ఆర్థిక సాయం అందిస్తామని శాసనసభలో ప్రకటించారు.



**డ్రైనేజీ వ్యవస్థకు ప్రాధాన్యం**

గతంలో కాలువల పూడికతీత చేపట్టకపోవడంతో బ్యాక్ వాటర్ వల్ల నేలలో లవణీయత పెరిగి కొబ్బరి చెట్లు దెబ్బతిన్నాయని తెలిపారు. శంకరగుప్తం కాలువ పనులను ప్రారంభించామని, డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు.

**అంతర పంటల ప్రోత్సాహం**

కొత్త తోటల విస్తరణకు హెక్టారుకు రూ.56 వేల సబ్సిడీ ఇస్తున్నామని వివరించారు. రైతుల ఆదాయం పెంచేందుకు కొబ్బరి తోటల్లో కోకో, అరటి వంటి అంతర పంటలను ప్రోత్సహిస్తామని మంత్రి తెలిపారు.

## బీసీలకు రాజకీయ అధికారం చారిత్రాత్మకం

మొదటిపేజీ తరువాయి

**అమరావతి, ఆగష్టు 18 :**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించే దిశగా మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని తెలిపారు. బీసీలు పార్టీకి వెన్నెముక అని కొనియాడారు.

రాజకీయ సాధికారతకు పెద్దపీట

పార్టీ కోసం పనిచేసిన సామాన్య బీసీ కార్యకర్తలను స్థానిక సంస్థల్లో ప్రజాప్రతినిధులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రిజర్వేషన్లను 34 శాతానికి పెంచే దిశగా అడుగులు వేస్తున్నామని చెప్పారు. ఎన్టీఆర్ ఆశయాల స్ఫూర్తితో బీసీలను నాయకత్వ స్థానాల్లో నిలబెడుతున్నామని వివరించారు.

మంత్రివర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు

నిర్ణయాలు తీసుకునే స్థాయికి బీసీలను తీసుకురావడమే నిజమైన సాధికారత అని హోంమంత్రి పేర్కొన్నారు. ఈ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ తో పాటు సహచర మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు.

# పలు గ్రామాలలో సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

ముస్తాబాద్/ ఆగస్టు18 ప్రజా దివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని పలు గ్రామాలలో(ఆగస్టు 18 సర్వాయి పాపన్న గౌడ్ జయంతి) వేడుకలు ఘనంగా నిర్వహించారు



చరిత్రపూర్వపు వరంగల్ జిల్లా, ప్రస్తుత జనగామ జిల్లా, రఘునాథపల్లి మండలం, ఖిలాషాపూర్ గ్రామంలో జన్మించాడు. తండ్రి పేరు నాసగోని ధర్మన్న డాక్టర్గౌడ్. చుట్టు పక్కల గ్రామస్తులు గౌరవంతో ధర్మన్నదొర అనేవారు. తండ్రి చిన్నతనంలోనే చనిపోయారు. సర్వమ్మ అతడి తల్లి. అందరు అతన్ని పాపన్న గౌడ్అని పాపన్న దొర అన్ని పిలిచేవారు. పాపన్న ఎల్లమ్మకు పరమ భక్తుడు. తల్లి కోరిక మేరకు గౌడ వృత్తిని స్వీకరించాడు పాపన్న గౌడ్.తాను చేసిన పోరాటాలకు గాను ప్రజలు ఆయన్ని హిందు ధర్మ రక్షకుడు, తెలంగాణ చత్రఫతి శివాజీగా పేరుగాంచిన హిందూ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ముద్దుగా పిలిచేవారు.ధూళిమిట్ట వీరగల్లు ప్రకారం ఆగష్టు 18, 1650 నాడు పాపన్న గౌడ్ వరంగల్ జిల్లాలో గౌడ్ కులంలో జన్మించాడు. గౌడ చరిత్రలో ముఖ్యమైన స్థానం ఉన్న వ్యక్తి. పాపన్న గౌడ్ బాల్యంలో పశువులను కాస్తూ ఆనాటి సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు గమనించేవాడు. తల్లి సర్వమ్మకు ఒక్క కొడుకు కావడంతో గారాబంగా పెంచింది. పాపన్న వంశం శైవమతస్థులై (శివభక్తులు) (గౌడు కులం వారందరు) నిత్యం పూజలు సంప్రదాయాలను పాటించేవారు.ఆనాటి సమాజంలో కొనసాగుతున్న అసమానతలపై పాపన్న కలతచెందేవాడు. వివిధ కులాల వారిని కూడా కలుపుకొని హిందువులు అందరు ఒకే పంథా, ఒకే ధర్మానికి చెందినవారు. అలాంటప్పుడు వారిలో భేధభావాలు ఉండకుడదు అనేవాడు పాపన్న గౌడ్. సమాజంలోని అసమానతలపై యుక్త వయసు వచ్చే నాటికి క్రమక్రమంగా వ్యతిరేకించాడు. వీటిని పోత్సహించిన తురకలపై తిరుగుబాటు జెండా ఎగరేయాలని ఎప్పుడు మనసులో తలుస్తూ ఉండేవాడు.ఇతర కులాల వారితో కలిసి తిరిగుతూ మనమంతా హిందువులం మన మాతృభూమి ఈ మట్టితల్లియే, మనదైన నాగరికత, సంస్కృతి హైందవ ధర్మమే అని వాళ్ళందరితో చాటి చెప్పి మనమంతా కులాలకు అతీతంగా కలిసి హిందువులుగా కలిసి నడవాలి అంటరానితనం అసమానతలకు కారకులైన తురకలను అంతమొందించాలని వారందరిలో ధర్మం పట్ల భక్తిని, పరాక్రమాన్ని గుర్తు చేశాడు.వీరిలో చాకలి సర్వన్న, మంగలి మాసన్న, కుమ్మరి గోవిందు, జక్కుల పెరుమాళు ,, పాపన్న ప్రధాన అనుచరులు గా ఉండేవాళ్ళు . తల్లి సర్వమ్మ కోరికతో తాటిచెట్లు ఎక్కి (కలాలి) కల్లు గీయడం కులం పని చేయడం స్నేహితులు, పాపయ్య కల్లు తాగడం లోకం తీరు చుట్టుప్రక్కల హిందువులపై జరుగుతున్న తురకల అకృత్యాలను, వాళ్ళుచేస్తున్న దుర్మార్గపు పాలనా విషయాల గురించి చర్చలు గంటల తరబడి మాట్లాడుకునేవారు.ఒక్కసారి తురక సైనికులు పాపన్న వద్ద కల్లు తాగి వెళ్లిపోవుటకు సిద్ధం అవుచుండగా, కల్లు మండువాకు వస్తున్న పాపన్న స్నేహితుడు ఒకరు ధనరాసులు ఉన్నా.... కల్లు తాగి డబ్బులు ఇవ్వలేని నిరుపేద సైనికులు వెళ్లిపోవుటకు సిద్ధం అయ్యారా" అని సరసంగా అన్నాడు. అందుకు తురుష్క సైనికుల్లో ఒకడు కోపంతో పాపన్న స్నేహితుడిని తన్నడానికి కాలు ఎత్తాడు. అది చూసి ఆ క్షణంలో కోపోద్రిక్తుడైన పాపన్న, తన వద్ద కల్లు గీయడానికి ఉపయోగించు గీత కత్తి, మారు కత్తిలో ఒకదానితో తన ప్రాణ స్నేహితుణ్ణి తన్నుటకు కాలు ఎత్తిన సైనికుడి మెడ నరికాడు. దాంతో మిగతా సైనికులు పాపన్న మీదికి యుద్ధానికి రావడంతో, ఎంతో బలవంతుడైన పాపన్న వారిని కూడా అంతమొందించాడు.అప్పటి నుండి తురుష్క సైనికులు శిస్తులు వసూలు చేసుకొని వెళ్ళేదారిలో, పాపన్న అతని స్నేహితులతో కలసి తిరుగుబాట్లు ప్రారంభించాడు. అలా మొదలైన తిరుగుబాటుతో ఆయుధాలు, గుర్రాలు, డబ్బు అన్ని సమకూర్చుకున్నాడు. ఏ కులమైనా అంతా హిందుజాతి సంతానమే అని, ధర్మానికి, దైవానికి ప్రతీక అయిన కాషాయ జెండాను గోల్కొండ రాజ్యంలో ఎగురవేయాలని నిర్ణయించి ఆ దిశగా ప్రస్థానం ప్రారంభించాడు. అయితే పాపన్నకు ఎలాంటి వారసత్వ నాయకత్వం కాని, ధనంకాని, అధికారం కాని లేవు. గెరిల్లా సైన్యాన్ని తయారు చేసి, ఆ సైన్యం ద్వారా మొగలు సైన్యం పై దాడి చేసి, తన సొంత ఊరు ఖిలాషాపూర్ని రాజధానిగా చేసుకొని, 1675లో సర్వాయిపేటలో తన రాజ్యాన్ని స్థాపించాడు.ఛత్రపతి శివాజీ సమకాలికుడు పాపన్న...నిజాం ఆకృత్యాలపై తన పోరాటంలో పాపన్న ఒక్కో మెట్టు ఎక్కుతూ దాదాపు 12 వేల మంది సైనికులను సమకూర్చుకుని ఎన్నో కోటలను జయించి, చివరకు గోల్కొండ కోటను స్వాధీనపర్చుకొని 7 నెలలపాటు అధికారం చెలాయించాడు.అప్పటివరకు అందమైన హిందూ స్త్రీలను తురక నవాబులు, వారి తురక సైనికులు ఎత్తుకెళ్ళేవాళ్ళు, హిందూ స్త్రీలపై అత్యాచారాలు చేసేవారు. ముల్లును ముల్లుతోనే తీయాలనేది పాపన్న నైజం. హిందువులందరూ తనలా ధైర్యంగా పోరాడాలని భావించి ముస్లిం యువతులను పెళ్ళి చేసుకునేలా ...

# కొండాపూర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పై నిర్లక్ష్యం ఎందుకు...?

- వెంటనే వినియోగంలోని తీసుకురావాలని డిమాండ్

ముస్తాబాద్/ ఆగస్టు18 ప్రజా దివాస్





రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామంలో గత బి ఆర్ఎస్ ప్రభుత్వం హయంలో గూడు లేని నిరుపేదల కోసం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ప్రభుత్వాలు మారినా ప్రజలకు అందుబాటులో రాని 40 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంను సౌల క్రాంతికుమార్ సందర్శించి ఈనాటి ప్రజా ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్న నిర్మాణ పనులను పూర్తి చేసి నిరుపేదలైన గూడు లేని నిరుపేదలకు ఇచ్చి వినియోగంలోనికి తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీరు పేదలకు అందని ద్రాక్షపండుల కొండాపూర్ లో డబుల్ బెడ్ రూంలు గత మరియు ప్రస్తుత ప్రభుత్వాల నిర్లక్ష్యం వలన ఇప్పటివరకు పంపిణీ చేయకపోవడం పట్ల భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్ ఆధ్వర్యం లో కొండాపూర్ లో గత నాలుగు సంవత్సరాల క్రితం నిర్మించిన 40 డబుల్ బెడ్ రూమ్ లు పేదలకు ఎందుకు పంపిణి చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు గత మరియు ప్రస్తుత ప్రభుత్వాలు కాలక్షేపం చేయడం సరికాదన్నారు వెంటనే పెండింగ్ లో ఉన్న బ్యాలన్స్ పనులు పూర్తి చేసి అర్హులైన లబ్దిదారులకు అందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సర్దని నందం ,శక్తీ కేంద్రం ఇన్చార్జి చిగురు వెంకన్న బూత్ అధ్యక్షులు పెద్దూరీ శ్రావణ్ , అయినేని అంజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ నారోజు రాజు, దాసోజు శ్రీను, సుతారి భగత్, తినేటి భగత్, సోషల్ మీడియా కో కన్వీనర్ ఉమ్మనవేణి ధను పాల్గోన్నారు

# భార్య చేతిలో ఏసీటీవో హత్య ..రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఆస్తి వివాదాలే కారణం

- ఈ నెల 31న ఏసీటీవో వెంకటేశ్వర్లు ఉద్యోగ విరమణ
- సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో ఘటన

హుస్నాబాద్ నియోజకవర్గం / ప్రజాధివాస్ ఆగస్టు 18

రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఆస్తి పంపకాలపై వివాదం తలెత్తడంతో భార్య చేతిలో అసిస్టెంట్ కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్ (ఏసీటీవో) హత్యకు గురయ్యాడు. ఈ ఘటన సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని హనుమాన్ నగర్ లో ఆదివారం రాత్రి జరిగింది. హనుమాన్ నగర్ కు చెందిన కోటి వెంకటేశ్వర్లు (60) ఆసిఫాబాద్ జిల్లాలో ఏసీటీవోగా పనిచేస్తున్నారు. ఇతడికి 35 ఏండ్ల కింద రాజమణితో వివాహమైంది. వీరికి ఇద్దరు బిడ్డలు, ఒక కొడుకు ఉన్నారు. రాజమణి మీర్జాపూర్లో ఏఎన్ఎంగా పనిచేస్తోంది.వెంకటేశ్వర్లు 20 ఏండ్ల కింద భూమిక అనే మహిళను రెండో పెండ్లి చేసుకొని




మంచిర్యాలలో ఉంటున్నాడు. భూమికకు కూడా ఇద్దరు బిడ్డలు, ఒక కొడుకు ఉన్నారు. వెంకటేశ్వర్లు అప్పుడప్పుడు హుస్నాబాద్లోని రాజమణి వద్దకు వచ్చి వెళ్తుండేవాడు. ఈ నెల 31న వెంకటేశ్వర్లు ఉద్యోగ విరమణ చేయనుండడంతో ఆయనకు వచ్చే రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఆస్తి పంపకాలపై మొదటి భార్య రాజమణితో గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఆదివారం హుస్నాబాద్లో పెద్దమనుషుల సమక్షంలో పంచాయితీ నిర్వహించారు. ఇంటికి వెళ్లిన అనంతరం గొడవ తీవ్రం కావడంతో ఆగ్రహానికి గురైన రాజమణి రోకలి కర్రతో వెంకటేశ్వర్లు తలపై కొట్టింది. తీవ్రంగా గాయపడ్డ ఆయనను వెంటనే హుస్నాబాద్కు అక్కడి నుంచి కరీంనగర్లోని ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించారు. పరీక్షించిన డాక్టర్లు వెంకటేశ్వర్లు అప్పటికే చనిపోయినట్టు చెప్పారు.మృతుడి తమ్ముడు కోటి దేవయ్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్టు హుస్నాబాద్ ఎస్సై లక్ష్మారెడ్డి తెలిపారు. కాగా, వెంకటేశ్వర్లును కొట్టి చంపింది భార్య రాజమణి కాదని ఆమె కొడుకేనని పలువురు అనుమానిస్తున్నారు. అతడు హైదరాబాద్లోని గాంధీ హాస్పిటల్ లో డాక్టర్గా పనిచేస్తుండగా.. కొడుకుపై కేసు నమోదైతే ఉద్యోగం పోతుందన్న భయంతోనే నేరాన్ని రాజమణి తనపై వేసుకుందన్న ప్రచారం జరుగుతోంది.

# ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ లో ఇందిరమ్మ ఇల్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్
- పెద్దలింగాపూర్ లో పీ హెచ్ సీ తనిఖీ

ఇల్లంతకుంట మండలం / ప్రజాదివాస్ ఆగస్టు 18



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు.ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామంలో పసుల రవళి ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తుండగా, మంగళవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. ఎంత విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు? ఎప్పటి వరకు పూర్తి చేస్తారో అని లబ్ధిదారును అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి నాలుగు విడతల్లో రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయం ప్రభుత్వం మంజూరు చేస్తుందని వెల్లడించారు. త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ముందుగా ఫార్మసీ, మేల్, ఫిమేల్ వార్డులు పరిశీలించారు. ఉద్యోగులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు.

వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ.. రోగులకు సేవలు అందించాలని సూచించారు. ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని తెలిపారు. పరిశీలనలో తహసీల్దార్ సురేష్, ఎంపీడీఓ శశికళ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దూరు మహాలక్ష్మి ఫర్నిచర్ షాప్‌లో ఘోర అగ్నిప్రమాదం

- ఉత్తరప్రదేశ్ యువకుడు సజీవ దహనం సిరిసిల్లలో భారీ అగ్నిప్రమాదం
- ప్రమాద స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ మహేష్ బీ గీతే: ఘటనపై పోలీసుల దర్యాప్తు ప్రారంభం

రాజన్న సిరిసిల్ల జిల్లా / ప్రజాదివాస్ ఆగస్టు 18



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పెద్దూరు వద్ద ఉన్న మహాలక్ష్మి ఫర్నిచర్ షాప్‌లో మంగళవారం ఉదయం ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. ప్రమాద సమయంలో షాప్‌లో నిద్రిస్తున్న ఉత్తరప్రదేశ్‌కు చెందిన నలుగురు కూలీలలో ముగ్గురు అప్రమత్తమై బయటకు పరుగులు తీసి ప్రాణాలు దక్కించుకోగా, మహమ్మద్ ఇస్లాం అనే యువకుడు దట్టమైన పొగ, మంటల్లో చిక్కుకుని సజీవ దహనమయ్యాడు. ఫర్నిచర్ భారీగా ఉండటంతో మంటలు క్షణాల్లో వ్యాపించి పరిసర ప్రాంతాలను దట్టమైన పొగ కమ్మేసింది. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటల తీవ్రత ఎక్కువగా ఉండటంతో జేసీబీ సహాయంతో గోడలు, షట్టర్‌ను బద్దలు కొట్టి లోపలికి వెళ్లాల్సి వచ్చింది. నాలుగు ఫైర్ ఇంజిన్ల సాయంతో సుమారు మూడు గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. అప్పటికే షాప్‌లోని ఆస్తి అంతా పూర్తిగా దగ్ధమై తీవ్ర నష్టం వాటిల్లింది. జిల్లా ఎస్పీ మహేష్ బీ గీతే సంఘటనా స్థలాన్ని సందర్శించి ప్రమాద వివరాలను సేకరించగా, పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ అధికారుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక.

ఎన్నికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.



రాజన్న సిరిసిల్ల జిల్లా /ప్రజాదివాస్ ఆగస్టు 18

జిల్లా పోలీస్ కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్ నందు పోలీస్ అధికారుల సంఘం కార్యవర్గానికి నిర్వహించిన ఎన్నికల్లో పోలీస్ అధికారులు,సిబ్బంది పోలీస్ అధికారుల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అదేశాలతో ఎన్నికల నోడల్ అధికారి స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ వెంకటేశ్వర్లు ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు ఆర్.ఐ అడ్మిన్ పర్యవేక్షణలో ఈ ఎన్నికలు నిర్వహించబడ్డాయి. ఈఎన్నిక సందర్భంగా జిల్లా ఎస్పీ ఎన్నికలు జరుగుతున్న ప్రాంతానికి చేరుకోని ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించడంతో పాటు, ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందు తీసుకోవాల్సిన చర్యలపై నోడల్, ఎన్నికల నిర్వహణ అధికారులకు పలు సూచనలు చేసారు.

**ఈరోజు నిర్వహించిన ఎన్నికల్లో గెలుపొందిన వారి వివరాలు.**

-అధ్యక్షునిగా వేములవాడ టౌన్ కానిస్టేబుల్ ఎస్.గోపాల్ ఎన్నిక
-ఉపాధ్యక్షులుగా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వి. రవి .మరియు వేములవాడ రూరల్ ఎస్.ఐ వెంకట్రాజం ఎన్నిక.
-సెక్రటరీగా సి.ఐ సిరిసిల్ల రూరల్ కె. నాగేశ్వరరావు ఎన్నిక
-జాయింట్ సెక్రటరీ గా గంబిరావుపేట కానిస్టేబుల్ డి.శ్రీనాథ్ రాజ్ ఎన్నిక
-ఆర్గనైజింగ్ సెక్రటరీగా స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ ఏం.ప్రకాష్ ఎన్నిక
-ట్రెసరర్ గా జిల్లా పోలీస్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఏ.వేణు.

**ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబెర్స్ గా ఎన్నికైన వారు.**

-ముస్తాబద్ కానిస్టేబుల్ కె.గోపాల్.
-ఎల్లారెడ్డిపేట్ కానిస్టేబుల్ ఏ. శ్రీనివాస్.
-బోయినపల్లి కానిస్టేబుల్ ఏ. సుధాకర్.
-తంగాళ్లపల్లి హెడ్ కానిస్టేబుల్ పద్మ
-ఆర్మడ్ రిజర్వ్ కానిస్టేబుల్ గడ్డం .మహేష్
-ఆర్మడ్ రిజర్వ్ కానిస్టేబుల్ బి.తిరుపతి

ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పోలీస్ అధికారుల సంఘం నూతన కార్యవర్గం సభ్యులకు అభినందనలు తెలియజేసారు.

# వేములవాడలో ఘోర రోడ్డు ప్రమాదం.. కారు-బైక్ ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు



వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 18

వేములవాడ పట్టణంలోని జగిత్యాల బస్టాండ్ నుంచి శాస్త్రాయపల్లి వెళ్లే మార్గంలో ఉన్న మధు రాజేందర్ పెట్రోల్ బంక్ వద్ద చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వేగంగా వచ్చిన ఓ కారు, ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనాన్ని బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు తక్షణమే స్పందించి, తీవ్రంగా గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు, బాధితుల వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# ఇస్సానగర్ లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు..



ప్రజాదివాస్

కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండలంలోని ఇస్సానగర్ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఆయన చేసిన పోరాటాలను స్మరించుకుంటూ నాయకులు, గౌడ సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గొప్ప వీరుడు, ధైర్యశాలి, ప్రజా నాయకుడని అన్నారు. అణగారిన వర్గాలు, సామాన్య ప్రజల ఆత్మగౌరవం కోసం ఆయన పోరాడారని తెలిపారు. ఆ కాలంలో నెలకొన్న సామాజిక అసమానతలు, దోపిడీ, అన్యాయాలకు వ్యతిరేకంగా పాపన్న గౌడ్ ధైర్యంగా పోరాడారని గుర్తుచేశారు. పాపన్న గౌడ్ కేవలం యోధుడు మాత్రమే కాదని, ప్రజల ఆత్మగౌరవం కోసం పోరాడిన మహానాయకుడని పేర్కొన్నారు. ఆయన జీవితంలో చూపిన ధైర్యం, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా వెనుకడుగు వేయకుండా లక్ష్యం కోసం పోరాడిన ఆయన స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన గౌరవం, సమాన అవకాశాలు కల్పించే దిశగా అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. పాపన్న గౌడ్ జయంతిని కేవలం వేడుకగా నిర్వహించడం మాత్రమే కాకుండా, ఆయన ఆశయాలను జీవితంలో ఆచరణలో పెట్టాలని అన్నారు. యువత విద్య, ఉపాధి రంగాల్లో ముందుకు సాగడంతో పాటు సమాజ సేవలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇసానగర్ గౌడ సంఘం అధ్యక్షుడు ఉప్పరపల్లి స్వామి గౌడ్, డైరెక్టర్ ఆశం పోష గౌడ్, ఉప్పునూతల ధర్మ గౌడ్, లింగాల రమేష్ గౌడ్, ధర్మగారి రమేష్ గౌడ్, ఉప్పరపల్లె సత్య గౌడ్, గ్రామ సర్పంచ్ ధర్మగారి రాజా గౌడ్, ఉప సర్పంచ్ పొట్టిగారి రేణుక, వార్డు సభ్యులు, గౌడ సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ధైర్యం మనకు స్ఫూర్తి కావాలి.. ఆయన ఆత్మగౌరవ పోరాటం మనకు మార్గదర్శకం కావాలి.. ఆయన ఆశయాలతో సమాజాన్ని మరింత అభివృద్ధి చేసుకుందాం అని ఈ సందర్భంగా పలువురు పిలుపునిచ్చారు.

# కామారెడ్డికి రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్..




ప్రజాదివాస్

కామారెడ్డి నియోజకవర్గంలో రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్ (వై.ఐ.ఐ.ఆర్.ఎస్.) ఏర్పాటు కానుంది. ఈ మేరకు పరిపాలనా అనుమతులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కృతజ్ఞతలు తెలిపారు. కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌తో కలిసి షబ్బీర్ అలీ మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ ద్వారా జారీ చేసిన జి.ఓ.ఆర్.టి. నెంబర్.145, తేదీ 04-08-2026 ప్రకారం కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ (.వై.ఐ.ఐ.ఆర్.ఎస్.) కాంప్లెక్స్ భవన నిర్మాణానికి రూ.200 కోట్ల పరిపాలనా అనుమతులు మంజూరైనట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని షబ్బీర్ అలీ అన్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. కామారెడ్డి నియోజకవర్గానికి రూ.200 కోట్లతో .వై.ఐ.ఐ.ఆర్.ఎస్.మంజూరు కావడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. ఈ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ద్వారా ఒకే ప్రాంగణంలో నాణ్యమైన పాఠశాల విద్యతో పాటు ఉన్నత విద్యకు అవసరమైన విద్యా వాతావరణం కల్పించనున్నట్లు తెలిపారు. ఆధునిక తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయం, క్రీడా సదుపాయాలు, విద్యార్థుల వసతి, భోజనం తదితర మౌలిక వసతులు అందుబాటులోకి రానున్నాయని వివరించారు. పేద, ప్రతిభావంతులైన విద్యార్థులకు మెరుగైన విద్య అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని షబ్బీర్ అలీ తెలిపారు. ఆర్థిక పరిస్థితులు విద్యార్థుల భవిష్యత్తుకు అడ్డంకిగా మారకూడదనే ఉద్దేశంతో విద్యారంగంలో భారీ పెట్టుబడులు పెడుతున్నామని చెప్పారు. వై.ఐ.ఐ.ఆర్.ఎస్. ద్వారా కామారెడ్డి విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు లభిస్తాయని, పోటీ ప్రపంచానికి వారిని సిద్ధం చేయడంలో ఈ సంస్థ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం విద్యాసంస్థల ఆధునీకరణ, మౌలిక వసతుల కల్పన, డిజిటల్ విద్య, ప్రయోగశాలలు, ఆధునిక భవనాల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. కామారెడ్డిని విద్యా హబ్‌గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంలో భాగంగా రూ.200 కోట్ల (వై.ఐ.ఐ.ఆర్.ఎస్.) ప్రాజెక్టు మరో కీలక ముందడుగు అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో విద్యారంగాన్ని మరింత బలోపేతం చేస్తామని, కామారెడ్డి నియోజకవర్గ విద్యార్థులకు అత్యుత్తమ విద్యా అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని షబ్బీర్ అలీ తెలిపారు. ఈ విద్యాలయాన్ని మండలంలో నిర్మించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఉమా శ్రీనివాస్, డీసీసీ మాజీ అధ్యక్షుడు కైల శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఐరేని సందీప్ కుమార్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు, ఏఎంసీ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
9

# పాపన్న గౌడ్ ఆశయాల సాధన కోసం పోరాటాలకు సిద్ధం కావాలి..

-కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సైదగౌని వెంకట్ గౌడ్



ప్రజాదివాస్

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి సందర్భంగా కామారెడ్డి పట్టణంలోని కల్లు గీత కార్మిక సంఘం కార్యాలయం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సైదగౌని వెంకట్ గౌడ్ మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బహుజనుల కోసం పోరాడిన మహావీరుడని, బహుజన రాజ్య స్థాపన కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప యోధుడని కొనియాడారు. పాపన్న గౌడ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు గౌడలు, కల్లు గీత కార్మికులు ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతోనే పరిమితం కాకుండా, గీత వృత్తి పరిరక్షణకు పటిష్టమైన చట్టాలను రూపొందించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. గీత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కోరారు. గీత కార్మికుల సమస్యలను పరిష్కరించి, వారి వృత్తికి భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. పాపన్న గౌడ్ చూపిన పోరాట స్ఫూర్తితో గౌడ, గీత కార్మికుల హక్కుల సాధన కోసం భవిష్యత్‌లో మరిన్ని ఐక్య ఉద్యమాలు చేపడతామని వెంకట్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రవీందర్ గౌడ్, సాయాగౌడ్, శంకర్ గౌడ్, రమేష్ గౌడ్, భాస్వ గౌడ్, చాణక్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీలకు రావాలని జిల్లా ఎస్పీకి ఆహ్వానం

**- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**

ప్రజాదివాస్

కొత్తగూడెం క్రీడలు: ఈనెల 30వ తేదీన పాల్వంచ ఇంజనీరింగ్ అసోసియేషన్ హాల్ లో జరగనున్న జిల్లా స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలకు హాజరుకావాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజుకు జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్,యూనిటీ గోల్డ్స్ జిమ్ నిర్వాహకులు ఎం.డి.నూర్,ఎండి.జాకీర్ ఆహ్వాన పత్రికను అందజేశారు.కొత్తగూడెంలోని ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజును ఆయన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈసందర్భంగా ఎస్పీకి పోటీల గురించి వివరించి పోటీల ప్రారంభోత్సవానికి తప్పకుండా హాజరుకావాలని ఆహ్వానించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో చదువుతో పాటు క్రీడలకు అత్యంత ప్రాధాన్యత పెరిగిందని అందులో భాగంగా జిల్లాలో క్రీడలు,క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశ్యంలో జిల్లా స్థాయి ఎంకరేజ్మెంట్ బెంచ్ ప్రెస్ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు.




# జిల్లాలో కుష్ఠ వ్యాధి నిర్మూలనపై అవగాహన సదస్సు..

ప్రజాదివాస్

జాతీయ కుష్ఠ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర బృందం మంగళవారం కామారెడ్డి జిల్లాలో పర్యటించి, కుష్ఠ వ్యాధి నివారణ, ముందస్తు గుర్తింపు, చికిత్సపై వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ప్రజలకు అవగాహన కల్పించింది.హైదరాబాద్‌కు చెందిన స్టేట్ లెప్రసీ కంట్రోల్/ఎరాడికేషన్ (ఎస్.ఎల్.సి.) బృందం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జె. వెంకటి ఆధ్వర్యంలో జిల్లాలోని పలు ఆరోగ్య కేంద్రాలను సందర్శించింది. ఈ సందర్భంగా పీహెచ్‌సీ బిక్కనూరు, పీహెచ్‌సీ ఎస్ఎస్‌సీ నగర్, యూపీహెచ్‌సీ రాజీవ్‌నగర్‌తో పాటు డీఎంహెచ్ఓ కార్యాలయంలో లెప్రసీ నోడల్ పర్సన్లు, వైద్య సిబ్బందికి కుష్ఠ వ్యాధిపై సమగ్ర అవగాహన కల్పించారు. కుష్ఠ వ్యాధిని తొలిదశలోనే గుర్తించి, వెంటనే చికిత్స అందించడం ద్వారా వ్యాధి తీవ్రతను తగ్గించడంతో పాటు అంగవైకల్యాన్ని నివారించవచ్చని రాష్ట్ర బృందం అధికారులు



తెలిపారు. కుష్ఠ వ్యాధి పూర్తిగా నయం చేయగల వ్యాధి అని, వ్యాధిపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించేందుకు నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.జిల్లాలోని ప్రతి మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు సమన్వయంతో పనిచేస్తూ అనుమానిత కేసులను గుర్తించి, అవసరమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ప్రజలు చర్మంపై స్పర్శ తగ్గిన మచ్చలు, తిమ్మిరి వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లాలో నిర్వహిస్తున్న కుష్ఠ వ్యాధి సర్వేలు, అవగాహన కార్యక్రమాలను రాష్ట్ర బృందం పరిశీలించింది. సంబంధిత రికార్డులు, నివేదికలను తనిఖీ చేసి, కార్యక్రమాల అమలుపై అధికారులకు పలు సూచనలు చేసింది. జిల్లాను కుష్ఠ వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు వైద్య సిబ్బందితో పాటు ప్రజలు కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి అధికారులు ఎస్.ఎం.ఓ. డాక్టర్ రాజు, డీపీఎంవోలు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, డి.ఎస్.ఓ సురేందర్, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి. ప్రదీప్ కుమార్, డీపీఎం జీవన్‌తో పాటు జిల్లాలోని పీహెచ్‌సీల లెప్రసీ నోడల్ పర్సన్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ వగ్గెల సీతారాములు కి నివాళులు అర్పించిన సిపిఐ నాయకులు

**- అంతిమ యాత్రలో పాల్గొన్న సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం**

**- కామ్రేడ్ వగ్గెల సీతారాములు మరణం పార్టీకి తీరని లోటు**

**- సీతారాములు పార్టీకి చేసిన సేవలు వెలకట్టలేనివి**

ప్రజాదివాస్



సిపిఐ సీనియర్ నాయకులు, మండల కార్యదర్శి వగ్గల అర్జున్ రావు.సోదరులు వగ్గెల సీతారాములు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నిన్న రాత్రి వారి స్వగ్రామమైన అశ్వరావుపేట మండలం, ఉసిర్లగూడెం గ్రామంలో స్వర్గస్తులైనారు. వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ అంతిమ యాత్రలో పాల్గొన్న సీపీఐ నాయకులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ అశ్వరావుపేట నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం,కామ్రేడ్ వగ్గెల సీతారాములు. వారి కుటుంబం సిపిఐ పార్టీకి దశాబ్దాలుగా చేసిన కృషి వెలకట్టలేనిది అని. ఎన్నో భూ పోరాటాలలో ,ఉద్యమాలలో తనదైన ముఖ్య భూమిక పోషించారని,ఆయన మరణం భారత కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు అని,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం కామ్రేడ్ వగ్గెల సీతారాములు గారి పార్థివ దేహానికి పార్టీ జెండాను కప్పి, పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వగ్గెల అర్జున్ రావు, సిపిఐ పట్టణ కార్యదర్శి నూకవరపు విజయ్ కాంత్ మరియు సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# గౌతమ్‌పూర్‌లో బి ఎల్ ఓ లకు ఘన సన్మానం

**- పద్మ, ఈశ్వరి, శివలీల, మస్తాన్ లకు సన్మానం**

**- ప్రజాస్వామ్య పరిరక్షణలో నమోదు అధికారుల సేవలు అభినందనీయం**

**- ఓటర్ల సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సిబ్బందికి ప్రత్యేక గౌరవం**

**- గౌతమ్‌పూర్‌లో ఓటు హక్కు నమోదు అధికారులకు ఘన సన్మానం**



ప్రజాదివాస్

చుంచుపల్లి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం గౌతమ్‌పూర్ గ్రామపంచాయతీ ప్రాంగణంలో ఓటు హక్కు నమోదు అధికారులను (బి.ఎల్.ఓలను) ప్రజాప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోగా, ఎంతో బాధ్యతాయుతంగా పూర్తి చేసినందుకుగాను ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గౌతమ్‌పూర్ సర్పంచ్ సపావత్ కళ్యాణి, ఉప సర్పంచ్ గంగారం, పంచాయతీ కార్యదర్శి షర్మిలలు ఓటు హక్కు నమోదు అధికారులకు పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం సర్పంచ్, ఉప సర్పంచ్, కార్యదర్శులను నమోదు అధికారులు, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు కలిసి గౌరవించారు.అర్హులందరికీ ఓటు హక్కు కల్పన ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఇతర ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో నమోదు అధికారులు, ప్రతినిధులు ప్రతి ఓటును ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిరంతరం శ్రమించారని కొనియాడారు. ఉన్నతాధికారుల మార్గదర్శకత్వంలో అర్హులైన పౌరుల ఓట్లు తొలగిపోకుండా అప్రమత్తంగా వ్యవహరించి ఈ సవరణ ప్రక్రియను జయప్రదం చేశారని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సపావత్ కళ్యాణి, ఉప సర్పంచ్ గంగారం, కార్యదర్శి షర్మిలతో పాటు నమోదు అధికారులు బి ఎల్ ఓ లు పద్మ, ఈశ్వరి, శివలీల, మస్తాన్; వార్డు సభ్యులు ఎర్ర ప్రియాంక, శిల్ప, కేత రాధ, ఈశ్లవత్ కాంతమ్మ, సపావత్ సురేష్; గ్రామ పెద్దలు సొప్పరి క్రాంతి; ఆరోగ్య కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా టి వై జె ఎఫ్ చాంబర్స్ కమిటీ చైర్మన్ జన్మదిన వేడుకలు..

ప్రజాదివాస్

టి వై జె ఎఫ్ చాంబర్స్ కమిటీ చైర్మన్ మాజీ ప్రధాని స్వర్గీయ పి వి నర్సింహారావు తనయుడు పి వి ప్రభాకర్ రావు గారి 72 వ జన్మదినాన్ని పురస్కరించుకొని టి వై జె ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా తనుగుల జితేందర్ రావు ఆదేశాల మేరకు టి వై జె ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మెహబూబ్ ఆధ్వర్యంలో సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి లో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది..ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కామగల్ల నరేష్ మాట్లాడుతూ పి వి ప్రభాకర్ రావు గారు ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని,ఆయురారోగ్యాలతో పేదలకు మరెన్నో సేవలు చేయాలని కోరుతూ సంగారెడ్డి టి వై జె ఎఫ్ జిల్లా కమిటీ తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో టి వై జె ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్ కుమార్ గుప్తా, సంగారెడ్డి పట్టణ ఉపాధ్యక్షులు మహేందర్, జాయింట్ సెక్రటరీ జెల్లా బాగయ్య,ఆందోల్ కన్వెన్సీ ఉపాధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు..




# అశ్వారావుపేటలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ

**- సినీ హీరో సుమన్ చేతుల మీదుగా విగ్రహావిష్కరణ**

**- పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి: సినీ హీరో సుమన్**

**- పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం: తాటి వెంకటేశ్వర్లు**

**- పాపన్న గౌడ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి: కాసాని పద్మ**

**- బడుగు బలహీన వర్గాలకు పాపన్న గౌడ్ ఆత్మగౌరవ ప్రతీక: డా. భూక్యా ఉదయ జ్యోతి**



ప్రజాదివాస్

అశ్వారావుపేట, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా అశ్వారావుపేట పట్టణంలో గౌడ సంఘాల ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సినీ హీరో సుమన్ ముఖ్య అతిథిగా హాజరై పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాల వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, బూర్గంపహాడ్--అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు కూడా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.సినీ హీరో సుమన్ మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ధైర్యం, సాహసం, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని అన్నారు. అణగారిన వర్గాల హక్కులు, ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని సూచించారు. పాపన్న గౌడ్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పాపన్న గౌడ్ ఒక వర్గానికే పరిమితమైన నాయకుడు కాదని, అణగారిన వర్గాల ఆత్మగౌరవం, హక్కుల కోసం పోరాడిన గొప్ప ప్రజా యోధుడని అన్నారు. యువత ఆయన జీవిత చరిత్రను తెలుసుకుని పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అశ్వారావుపేటలో పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.కాసాని పద్మ మాట్లాడుతూ.. పాపన్న గౌడ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని కోరారు. డా. భూక్యా ఉదయ జ్యోతి మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాలకు పాపన్న గౌడ్ ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచారని అన్నారు.కార్యక్రమంలో కాసాని చంద్రమోహన్, ప్రసాద్ రావు, జుజ్జురపు శ్రీరామ్మూర్తి, మాజీ టౌన్ ప్రెసిడెంట్ సంపూర్ణ, మోటూరి మోహన్, వీరాజు, శివ, ఉమేష్, గోవింద్ గౌడ్, గాదెగోని వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. గౌడ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. 'జై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్' నినాదాలతో కార్యక్రమ ప్రాంగణం మార్మోగింది.

# విజ్ఞానం విమర్శించి కులానికి పెద్ద పీఠం డి ఎస్ ఓ నైజా

**- రాష్ట్ర నాయకులు ఎమ్మార్పీఎస్ పోనాల నారాయణ డిమాండ్**

ప్రజాదివాస్

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా: జిల్లా సైన్స్ అధికారి విధులు నిర్వహిస్తున్న అధికారి కుల, సంఘ, బంధు ప్రీతులకు అతీతంగా పనిచేస్తూ విద్యార్థులు, ఉపాధ్యాయులకు సమాన అవకాశాలు కల్పించాల్సి ఉండగా, కొందరికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారంటూ పలువురు ఉపాధ్యాయులు, దళిత సంఘాల నాయకులు ఆరోపించారు.జిల్లా సైన్స్ అధికారిగా పనిచేస్తున్న వ్యక్తి ఒక ప్రధాన ఉపాధ్యాయ సంఘంలో జిల్లా నుంచి రాష్ట్ర శాఖకు బాధ్యతలు నిర్వహించడం కూడా నిబంధనలకు అనుగుణమేనా అనే అంశంపై విచారణ జరపాలని వారు కోరుతున్నారు. ముఖ్యంగా గుజరాత్ విద్యా పర్యటనకు సీనియర్ ఉపాధ్యాయులను పక్కన పెట్టి జూనియర్ ఉపాధ్యాయులకు అవకాశం కల్పించారని ఆరోపించారు.కాగజ్‌నగర్‌లో పనిచేస్తున్న తనకు సన్నిహితమైన ఉపాధ్యాయుడికి ప్రతి సంవత్సరం అకాడమీ కోఆర్డినేటర్‌గా అవకాశాలు కల్పిస్తున్నారని, దహేగాం మండలానికి చెందిన మరో ఉపాధ్యాయురాలికి కూడా వరుసగా అవకాశాలు దక్కేలా చేస్తున్నారని వారు పేర్కొన్నారు.రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు--2026 విషయంలో కూడా పక్షపాత ధోరణి ప్రదర్శిస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. ఒక ఉపాధ్యాయుడికి అవార్డు దక్కేలా ప్రయత్నిస్తూ, మరో కష్టపడి పనిచేసే ఉపాధ్యాయుడిపై గుర్తుతెలియని వ్యక్తుల పేర్లతో ఫిర్యాదులు పంపించారని ఆరోపించారు. ఈ అంశంపై సమగ్ర విచారణ జరపాలని వారు డిమాండ్ చేశారు.అలాగే ఇన్‌స్పైర్ మానక్‌లో జాతీయస్థాయికి ఎంపికై, పేటెంట్ హక్కులు సాధించిన విద్యార్థిని మమత, గైడ్ టీచర్ కేశవ్ కృషికి రావాల్సిన గుర్తింపును అధికారి తన ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేశారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. విద్యార్థి, గైడ్ టీచర్ కృషికి తగిన గుర్తింపు ఇవ్వాలని ఉపాధ్యాయులు



కోరుతున్నారు.గతంలో నిర్వహించిన జిల్లా స్థాయి విద్యార్థుల సెమినార్‌లో నిర్వాహకులు, న్యాయనిర్ణేతల ఎంపికలో కూడా పక్షపాతం జరిగిందని, తనకు అనుకూలమైన విద్యార్థికి రాష్ట్రస్థాయి అవకాశం కల్పించారని వారు ఆరోపించారు."విద్యారంగంలో అవకాశాలు ప్రతిభ ఆధారంగా, పారదర్శకంగా కల్పించాలి. కులం, బంధుత్వం లేదా ఉపాధ్యాయ సంఘాల అనుబంధాలకు ప్రాధాన్యత ఇస్తే విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం పడుతుంది. ఆరోపణలపై ఉన్నతాధికారులు స్వతంత్రంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలి" అని దళిత సంఘం నాయకులు పొన్నాల నారాయణ, రొడ్డ శంకర్, నాగరాజు, ఇగూరపు రాజయ్య, బొమ్మెన్న వెంకటి ఒక ప్రకటనలో కోరారు.

# మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అసత్య ఆరోపణలు మానుకోవాలి

**- ఆత్మకూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జలంధర్ రెడ్డి**

ప్రజాదివాస్



పరకాలలో రేవూరి ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రజా పాలన సందర్భంగా అభివృద్ధి కార్యక్రమాలకు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేసినారు నియోజకవర్గ అభివృద్ధిని చూసి ఓర్వలేని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అసత్య ఆరోపణలు చేస్తూ నియోజకవర్గ ప్రజలను తప్పు ద్రోవ పట్టిస్తున్నారు గత పది సంవత్సరములు నియోజకవర్గాన్ని దోచుకొని దాసుకున్న మాజీ ఎమ్మెల్యే కు పరకాల లోని ప్రజలు తగిన బుద్ధి చెప్పినా కూడా మారడం లేదు పరకాల శాసనసభ్యులు నియోజకవర్గాన్ని పలు విధాలుగా అభివృద్ధి చేస్తున్నారనడానికి ముఖ్యమంత్రి మళ్లీ ప్రకాష్ రెడ్డి కిఎమ్మెల్యే గా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరినారు మాజీ ఎమ్మెల్యే అసత్య ఆరోపణలు మానుకోవాలని పత్రికా ముఖముగా ప్రెస్ మీట్ పెట్టడం జరిగినది ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు సర్పంచులు సమన్వయ కమిటీ సభ్యులు యూత్ నాయకులు బూతు కమిటీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బహుజన చక్రవర్తి పాపన్న గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు మంత్రి దామోదర రాజనరసింహ

ప్రజాదివాస్

ఉదయించే సూర్యుడిలా వెలుగులు విరజిమ్మిన వీరుడు.!ఉరిమే పిడుగులా శత్రువులను తరిమిన ఉద్యమ ధీరుడు.!ఖిలాష్‌పూర్ ఖిల్లాపై తన వీరగాథను లిఖించిన రుద్రుడు.!గెరిల్లా సైన్యంతో శత్రు శిబిరాల్లో గిరికీలు కొట్టించిన యుద్ధ వీరుడు.!అతడు కేవలం ఒక రాజు కాదు...అతడు అట్టడుగు మనిషి గుండెల్లో పుట్టిన ఆత్మగౌరవ జ్వాల.!అతడు కేవలం ఒక యోధుడు కాదు...అతడు బహుజనుల బతుకుల్లో భరోసా నింపిన విప్లవ స్వరం.!బహుజనులకు బంధువై...దళితులకు ఆత్మీయుడై...అణగారిన వర్గాలకు అండగా నిలిచి...సైన్యాన్ని నడిపిన అర్జునుడు.!మొగలాయి రాజులకు ముచ్చెమటలు పట్టించిన గెరిల్లా సైనికుడు.!న్యాయానికి ఎదురొడ్డి నిలిచిన తిరుగుబాటు ధీరుడు.!అధికార మదాన్ని ఢీకొన్న ఆత్మగౌరవ యోధుడు.!తెలంగాణ నేల గర్వించే తొలి ఉద్యమ వీరుడు.!సర్వమ్మ ఒడిలో అల్లారుముద్దుగా పెరిగిన పాపడు...ధర్మన్న ఆలోచనా తీరును తన గుండెల్లో మోసిన తనయుడు...తల్లి ప్రేమను పంచుకున్న హృదయం...తండ్రి ధైర్యాన్ని పుణికిపుచ్చుకున్న పౌరుషం...అదే సర్వాయి పాపన్న గౌడ్.!గౌడ కులంలో పుట్టాడు...కల్లు వృత్తిని చేపట్టాడు...వులిని చేతబట్టాడు...మోకును నడుముకు కట్టుకున్నాడు...తాటి, ఈత చెట్లకు లొట్లు కట్టాడు...అమృతధారను ఒడిసిపట్టాడు...రేణుకా మాత పాదాలను భక్తితో కడిగాడు...వృత్తిని గౌరవంగా భావించి,శ్రమను శక్తిగా మార్చి,ఆత్మగౌరవాన్ని ఆయుధంగా మలచిన చైతన్య ధార్మికుడు పాపన్న గౌడ్.! కులం పేరుతో మనిషిని విభజించే వ్యవస్థను ప్రశ్నించాడు...మతం పేరుతో మనిషిని దూరం చేసే దురహంకారాన్ని ఎదిరించాడు...భూమి, తాటి, ఈత, పన్నుల పేరుతో పేదలపై దోపిడీ సాగించిన వారిపై పిడికిలి బిగించి తిరుగుబాటు జెండా ఎగరేశాడు.!అట్టడుగు వర్గాలను అక్కున చేర్చుకున్న దార్శనికుడు...స్త్రీమూర్తిని తల్లిగా భావించి గౌరవించిన నిజమైన భారతీయుడు...సమానత్వాన్ని

శ్వాసగా...స్వేచ్ఛను లక్ష్యంగా...ఆత్మగౌరవాన్ని ఆయుధంగా చేసుకున్న మహానుభావుడు.!అతని ఖడ్గం కేవలం యుద్ధం కోసం కాదు,అన్యాయపు సంకెళ్లను తెంచడానికి.!అతని సైన్యం కేవలం రాజ్యం కోసం కాదు,అణగారిన ప్రజల ఆత్మగౌరవం కోసం.!అతని పోరాటం కేవలం సింహాసనం కోసం కాదుసమానత్వ సమాజం కోసం.!అందుకే...తెలంగాణ నేల అతన్ని తెలంగాణ శివాజీగా కీర్తించింది.!బహుజన హృదయాలు అతన్ని చక్రవర్తిగా కొలిచాయి.!చరిత్ర అతని పేరును చెరగని అక్షరాలతో లిఖించింది.!ఖిలాష్‌పూర్ కోట గోడలు నేటికీ చెబుతున్నాయి"ఇక్కడ ఒక వీరుడు నడిచాడు!"తెలంగాణ గాలి నేటికీ చెబుతోంది."ఇక్కడ ఒక ఉద్యమం పుట్టింది!"బహుజనుల గుండెలు నేటికీ చెబుతున్నాయి."ఇతడు మా ఆత్మగౌరవానికి ప్రతీక.!"అతడే...అన్యాయాన్ని ఎదిరించిన




అగ్నిజ్వాల.!అణగారిన వారికి అండగా నిలిచిన ఆశాకిరణం.!తెలంగాణ వీరత్వానికి ప్రతిరూపం.!బహుజన చైతన్యానికి చిరునామా.!గోల్కొండ నేలపై గర్జించిన రారాజు,సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజు.!పాపన్న పేరు ఒక చరిత్ర కాదు...ఒక చైతన్యం.! పాపన్న గాథ ఒక గతం కాదు...ఒక స్ఫూర్తి.!పాపన్న పోరాటం ఒక యుద్ధం కాదు...ఆత్మగౌరవం కోసం తరతరాలకు వెలిగే మహాజ్యోతి! శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతి శుభాకాంక్షలు. సిలారపు దామోదర రాజనర్సింహ వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు.

# ఆత్మకూరు గ్రామంలో టీబీ ముక్త్ అభియాన్ ఆరోగ్య శిబిరము

**- జిల్లా టీబీ వైద్యాధికారి డా.ప్రదీప్ రెడ్డి**

**- ఆత్మకూరు మెడికల్ ఆఫీసర్ డా.స్పందన**

ప్రజాదివాస్



ఆత్మకూరు మండలంలో గ్రామపంచాయతీ నందు టీబీ ముక్త్ అభియాన్ ఫేస్ 2 ఆరోగ్య శిబిరము నందు క్షయ వ్యాధి ఎక్స్రే పరీక్షలు మరియు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమమునందు జిల్లా టీబీ వైద్యాధికారి డాక్టర్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ వృద్ధులు,ధూమపానము, మద్యపానము, హెచ్ఐవి, బాడీ మాస్ ఇండెక్స్ తక్కువగా ఉన్నవారు, 14 సంవత్సరాలు పైబడిన వారందరికీ, వారి సన్నిహితులకు అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి ఎక్సరే, తెమడ పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించి, కేఎంసి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కు శాంపిల్స్ను పంపించడం జరిగినది ఈ కార్యక్రమము నందు ఆత్మకూరు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్పందన మాట్లాడుతూ హై రిస్క్ గ్రామాల కింద మన ఆత్మకూరు ఎంపికైనందున ఈరోజు 182 మందికి టీబి పరీక్షలు,102 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆత్మకూరు మండల ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచన చేశారు ఇట్టి శిబిరము నందు ఆత్మకూరు సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి, ఇన్చార్జి క్షయ వ్యాధి అధికారి డాక్టర్ ప్రదీప్ రెడ్డి, డాక్టర్ స్పందన డాక్టర్ నర్సింగరావు ఆప్తమిక్ ఆఫీసర్ ప్రసాద్, సి హెచ్ ఓ లు మాధవరెడ్డి, జునేది, ఆరోగ్య పర్యవేక్షకులు రమేష్, రేడియో గ్రాఫర్స్ మహేష్, సిద్దార్థ, సదానందం,శ్రీనివాస్, ఏఎన్ఎం సునీత, ఆశాలు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్య మిత్రుడి అనారోగ్యానికి అండగా నిలిచిన అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డి

ప్రజాదివాస్

వీడియో కాల్ ద్వారా పరామర్శించి ధైర్యం చెప్పి జిల్లా నాయకులు వీరగోని రాజ్ కుమార్ అల్లం మర్రెడ్డి చేతుల మీదుగా రూ.25 వేల ఆర్థిక సహాయం అందజేత మానవత్వమే తన సేవా మార్గంగా భావిస్తూ ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తున్న ప్రముఖ పారిశ్రామికవేత్త అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డి మరోసారి తన మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు.గీసుగొండ గ్రామానికి చెందిన తన బాల్య మిత్రుడు వటుకుల మధుసూదన్ రెడ్డి (45) గత ఏడాది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంచానికే పరిమితమైన విషయం తెలుసుకున్న అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డి వీడియో కాల్ ద్వారా



మధుసూదన్ రెడ్డిని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, "మీకు నేను ఎల్లప్పుడూ తోడుగా ఉంటాను. ఎలాంటి ఇబ్బంది వచ్చినా, ఎప్పుడైనా నాకు ఫోన్ చేసి చెప్పండి. అధైర్యపడవద్దు" అంటూ ధైర్యం చెప్పారు.అనంతరం మధుసూదన్ రెడ్డి కుటుంబానికి తన వంతు సహాయంగా రూ.25,000 ఆర్థిక సహాయాన్ని పంపించారు. ఈ మొత్తాన్ని జిల్లా నాయకులు, గీసుగొండ సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్, జిల్లా నాయకులు అల్లం మర్రెడ్డి చేతుల మీదుగా మధుసూదన్ రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా అల్లం బాల కిషోర్ రెడ్డి చూపిన ఆప్యాయత, ఆర్థిక సహాయంపై మధుసూదన్ రెడ్డి కుటుంబ సభ్యులు మరియు మిత్రులు కృతజ్ఞతలు తెలిపారు. కష్టకాలంలో ఉన్న తన బాల్య మిత్రుడికి అండగా నిలిచి, ఆర్థిక సహాయంతో పాటు "నేను ఉన్నాను" అనే భరోసాను కల్పించడం మానవత్వానికి నిదర్శనమని పలువురు కొనియాడారు.

# భూ సమస్యలకు సత్వర న్యాయం చేయాలి

**- పరకాల ఆర్డీఓ డిఎస్ వెంకన్న**

ప్రజాదివాస్

భూభారతి సమస్యలను స్వత్వర న్యాయం చేపట్టేటట్టు అధికారులు కృషి చేయాలని పరకాల ఆర్డీఓ డిఎస్ వెంకన్న అన్నారు.మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంను సందర్శించి మాట్లాడారు భూ సమస్యల పై వచ్చిన ప్రజలకు సత్వర న్యాయం చేయాలనీ అధికారులకు సూచించారు.అనంతరం అధికారుల పనితీరును పరిశీలించి భూ భారతి సమస్యల పై అధికారులు చూపుతున్న పనితీరుపై తహసీల్దార్ నాయిని జగ్మోహన్ రెడ్డిని అభినందించారు.ఈ సందర్శనలో డిప్యూటీ తహసీల్దార్ మమత అధికారులు పాల్గొన్నారు.



## పెనుబల్లిలో బహుజన నాయకుడు సర్వాయి పాపన్న జయంతి ఘనంగా నిర్వహించారు

ప్రజాదివాస్



ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం రంగా ముత్యాల బంజర్ గ్రామంలోని సర్దార్ సర్వాయి పాపన్న 376 వ జయంతి సందర్భంగా పెనుబల్లి మండల గౌడ సంఘం మరియు బహుజనులు వివిధ పార్టీ నాయకులు సర్దార్ పాపన్న విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఈడ కమలాకర్ రావు పంది వెంకటేశ్వరరావు గంగా గిరిజపతిరావు ఇది రమేష్ మల్లన్న శ్రీనివాసరావు నాలుగో వార్డ్ నెంబర్ చలమాల సంధ్యారాణి బహుజన నాయకులు తాండ్ర రాజేశ్వరరావు పంతంగి వెంకటేశ్వరరావు కుక్క శ్రీనివాసరావు గాయం తిరుపతిరావు జాఫర్ అలీ పదిలం వెంకటేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని సర్వాయి పాపన్న సేవలను కొనియాడారు

## మద్నూర్‌లో బైక్ దొంగల ముఠా అరెస్ట్..

ప్రజాదివాస్

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలో బైక్‌లను దొంగిలిస్తున్న ఇద్దరు నిందితులను మద్నూర్ ఎస్ఐ ఏ. మోహన్‌రెడ్డి తన సిబ్బందితో కలిసి పట్టుకుని రిమాండ్‌కు తరలించారు.కేసు వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని దేగ్లూర్‌కు చెందిన జాదవ్ అజయ్, షేక్ అయాన్‌లు జల్సాలకు అలవాటు పడి డబ్బుల కోసం దొంగతనాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు తెలిపారు. గతంలో మహారాష్ట్రలోని చాకూర్ పోలీసులు వారిని పట్టుకున్నట్లు సమాచారం. అనంతరం తెలంగాణలోని మద్నూర్, డోంగ్లి ప్రాంతాల్లో బైక్‌లను దొంగిలించేందుకు ముందస్తు ప్రణాళిక రూపొందించారు

ఈ క్రమంలో జూలై 28న తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో డోంగ్లి గ్రామంలోని జాదవ్ దీపక్ ఇంటి కాంపౌండ్ గేటు తాళాన్ని పగలగొట్టి, ఆవరణలో ఉన్న హోండా షైన్ (టీఎస్ 16 ఈటీ 9299ను 7946) బైక్‌ను తమ వద్ద ఉన్న పాత తాళంతో దొంగిలించారు. అనంతరం మార్గమధ్యంలో హాండేకలూర్ గ్రామంలోని దేశ్‌పెట్వర్ గంగాధర్ ఇంటి ముందు ఉన్న హెచ్‌ఎఫ్ డీలక్స్ (టీఎస్ 17 సి 4311) బైక్‌ను కూడా అదే విధంగా దొంగిలించి దేగ్లూర్‌కు తీసుకెళ్లి చెరో బైక్‌ను తమ ఇళ్ల వద్ద ఉంచుకున్నారు.దొంగిలించిన రెండు బైక్‌లను పిట్లం, బిచ్కుంద ప్రాంతాల్లో విక్రయించేందుకు ఆగస్టు 17న బయలుదేరిన నిందితులను మద్నూర్ శివారులోని పాత భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో ఎస్ఐ మోహన్‌రెడ్డి తన సిబ్బంది విఠల్, శ్రావణ్, సంతోష్‌లతో కలిసి



పట్టుకున్నారు.నిందితుల నుంచి దొంగిలించిన రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి, నిందితులను రిమాండ్‌కు తరలించారు. బైక్ దొంగతనాలను ఛేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్ఐ మోహన్‌రెడ్డి, పోలీసు సిబ్బందిని పలువురు అభినందించారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాదివాస్



గ్రామపంచాయతీ కార్మికులకు సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు గ్రీన్ ఛానల్ ద్వారా కార్మికుల ఖాతాల్లో జీతాలు జమ చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు.గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు దమ్మపేట ఎంపీడీవో కార్యాలయం ఎదుట మంగళవారం రెండు రోజుల రిలే దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను రాష్ట్ర ప్రభుత్వం పెంచడం లేదన్నారు. ఎన్నికలకు ముందు సమ్మె శిబిరాల వద్దకు వచ్చిన ప్రస్తుత మంత్రులు, ఎమ్మెల్యేలు అనేక హామీలు ఇచ్చి ఇప్పుడు వాటిని విస్మరిస్తున్నారని విమర్శించారు.గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, రెండో పీఆర్సీని వర్తింపజేసి వేతనాలు పెంచాలని, జీవో నంబర్ 51ను సవరించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మురహరి రఘు, విజయలక్ష్మి, భవాని, మల్లేశ్వరి, యశోద, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్, తాగునీరు, వీధి దీపాల సమస్యలు పరిష్కరించాలి..

**-అదనపు కలెక్టర్ గిరి కి బీజేపీ కౌన్సిలర్ల వినతి**

ప్రజాదివాస్

కామారెడ్డి పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న శానిటేషన్, తాగునీరు, వీధి దీపాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ బీజేపీ కౌన్సిలర్లు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గిరిని కలెక్టరేట్ కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బీజేపీ కౌన్సిలర్లు మాట్లాడుతూ. వర్షాకాలం ప్రారంభమైనప్పటి నుంచి పట్టణంలోని పలు వార్డుల్లో పారిశుధ్య సమస్యలు తీవ్రంగా ఉన్నాయని తెలిపారు. ప్రధానంగా చెత్త సేకరణ సక్రమంగా జరగకపోవడం, డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయకపోవడం, చెత్త



సేకరణ వాహనాలు క్రమం తప్పకుండా రాకపోవడం వంటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. చెత్త బండ్లకు మరమ్మతులు అవసరమైన చోట వెంటనే రిపేర్లు చేయించి సేవలు నిరంతరంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగకపోవడంతో రాత్రి వేళల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అన్ని వార్డుల్లో వీధి దీపాలను పరిశీలించి, పనిచేయని దీపాలను వెంటనే మరమ్మతులు చేసి వెలిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.తాగునీటి సమస్యపై స్పందిస్తూ.. పలు వార్డుల్లో తాగునీటి సరఫరా చేసే బోర్ల మోటార్లు మరమ్మతులకు గురైతే వాటిని ఆలస్యం చేయకుండా వెంటనే రిపేర్ చేయాలని కోరారు. వార్డుల వారీగా గుర్తించిన సమస్యల జాబితాను అదనపు కలెక్టర్ గిరికి అందజేసి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు బీజేపీ కౌన్సిలర్లు తెలిపారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పట్టణంలో పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాల సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని వారు కోరారు.

## తొలి సామాజిక విప్లవకారుడు దళిత బహుజన వీరుడు సర్వాయి పాపన్న గౌడ్

ప్రజాదివాస్





అణగారిన వర్గాల ఆత్మగౌరవ ప్రతీక, తొలి దళిత బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంతుల రమేష్ గౌడ్ అన్నారు.వరంగల్ కలెక్టరెట్ సమావేశ మందిరంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతి కార్యక్రమం తెలంగాణ ప్రభుత్వం అద్వర్యంలో జిల్లా కలెక్టర్ డా: సత్య శారద అధ్యక్షతన మంగళవారం జరిగింది.ఈ కార్యక్రమంలో వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,అడిషనల్ కలెక్టర్ లు గణేష్,సంధ్యారాణి,డిసీడీఓ పుష్పలత, జెడ్పి సిఈఓ రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సంధర్భం గా రమేష్ గౌడ్ మాట్లాడుతూ... గోల్కొండ కోటపై బహుజన జెండా ఎగరేసి, సామాజిక సమానత్వం కోసం వీరోచితంగా పాపన్న గౌడ్ పోరాడన్నారు.ఆ మహనీయుని ఆశయాలను ఎప్పటికీ ముందుకు తీసుకెళ్దామన్నారు. బహుజనుల ముద్దు బిడ్డగా గోల్కొండ కోటను పాలించిన, రాజుగా కీర్తి కెక్కారని కొనియాడారు. గౌడుల కీర్తి ని చరిత్ర లో నిలిపిన సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను ముందుకు తీసుకు పోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని రమేష్ గౌడ్ తెలిపారు. ఈకార్యక్రమంలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గొపగాని వెంకట్ గౌడ్,రాష్ట్ర అధికార ప్రతినిది మద్దెల సాంబయ్య గౌడ్, తోటకూరి రాందాస్ గౌడ్, పెరుమాండ్ల శ్రీరామ్ గౌడ్, బొమ్మగాని శ్యామ్ కుమార్ గౌడ్, రామగోని సుధాకర్ గౌడ్, బత్తిని వెంకటేశ్వర్లు గౌడ్, వేముల రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కంచికచర్ల మండలం కీసర గ్రామానికి డ్రైనేజీ లేక రోడ్డుపై మురుగునీరు ఆగిపోతా ఉంది త్రాగునీటి సరఫరా చేయాలి (సిఐటియు)

ప్రజాదివాస్

కీసర గ్రామపంచాయతీ సెక్రెటరీ సుబ్రహ్మణ్యం వినతి పత్రం ఇస్తున్న గ్రామ ప్రజలు సిఐటియు నాయకులు ఈ సందర్భంగా సిఐటియు కంచికచర్ల మండల నాయకులు గోపినాయక్ మాట్లాడుతూ కంచికచర్ల మండలంలోని కీసర గ్రామంలో డ్రైనేజీ లేక రోడ్డుపై మురుగునీరు ఆగిపోతా ఉంది వీధి దీపాలు సరిగ్గాలేదు కుక్కలు కోతులు ఎక్కువగా ఉన్నాయి మరియు త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉంది పక్కనే మునేరు నది ప్రవహిస్తున్నా గ్రామ ప్రజలకు త్రాగడానికి మంచి నీరు అందడం లేదు సమస్య వివరాలు బోర్లలో ఉప్పునీరు గ్రామంలోని బోర్లు బావులన్నీ ఉప్పు క్షారాలు ఎక్కువగా ఉన్న నీటిని ఇస్తున్నాయి ఆ నీరు తాగడానికి వంటకు పనికిరావడం లేదు ప్రజల ఇబ్బందులు కార్మికులు పేద ప్రజలు రోజుకు క్యాన్ల నీరు కొనుక్కుని తాగాల్సి వస్తోంది వేసవిలో ఇది మరింత కష్టంగా మారింది దూరంగా వెళ్లి నీరు తెచ్చుకోవాల్సి వస్తోంది ఆరోగ్య సమస్యలు ఉప్పునీరు తాగడం వల్ల కిడ్నీ సమస్యలు గ్యాస్ కీళ్ల నొప్పులు వస్తున్నాయి ఇప్పటికే చాలా మంది అనారోగ్యానికి గురవుతున్నారు మునేరు నది పక్కనే ఉన్న కీసర గ్రామానికి మంచి నీరు అందించలేకపోవడం దురదృష్టకరం ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు డిమాండ్లు మునేరు నది నుంచి పైపులైన్ ద్వారా కీసర గ్రామానికి మంచి నీటి పథకం తక్షణమే మంజూరు చేయాలి ౼ా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి ఉచితంగా శుద్ధి చేసిన నీరు అందించాలి ప్రతి వార్డుకు తగినన్ని బోర్లు వేసి వాటికి మినరల్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలి కావున మానవతా దృక్పథంతో వెంటనే



చర్యలు తీసుకుని కీసర గ్రామ ప్రజలకు త్రాగునీటి సమస్యను పరిష్కరించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని సిఐటియు తరపున విజ్ఞప్తి చేస్తున్నాము లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి ఆందోళనలు చేయాల్సి వస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు

ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మంగమ్మ పెంచలమ్మ,అరుణ దేవి రాజకుమారి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ కానిస్టేబుల్ ఎస్సై ఉచిత శిక్షణకు దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాదివాస్



తెలంగాణ పోలీస్ శాఖలో కానిస్టేబుల్, సబ్ ఇన్‌స్పెక్టర్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ, యువకులకు నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు.నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ల పరిధిలోని అర్హులైన అభ్యర్థులు సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారుల ద్వారా అందించే గూగుల్ ఫామ్ లింక్ లేదా క్యూఆర్ కోడ్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ నెల 23న ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించనున్నారు. పరీక్ష 200 మార్కులకు ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. నిజామాబాద్ డివిజన్ అభ్యర్థులకు మాక్లూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని విజయ రూరల్ ఇంజనీరింగ్ కాలేజీలో, ఆర్మూర్ డివిజన్ అభ్యర్థులకు క్షత్రియ ఇంజనీరింగ్ కాలేజీలో, బోధన్ డివిజన్ అభ్యర్థులకు జూనియర్ ఇంటర్ డిగ్రీ కాలేజీలో పరీక్ష నిర్వహిస్తారు.స్క్రీనింగ్ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు సెప్టెంబర్ 1 నుంచి అక్టోబర్ 31 వరకు శిక్షణ ఇవ్వనున్నారు. ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు శిక్షణ కొనసాగుతుంది.రెండు నెలల శిక్షణ కాలంలో 10 గ్రాండ్ టెస్టులు నిర్వహించడంతోపాటు అభ్యర్థులందరికీ ఉచిత స్టడీ మెటీరియల్ అందించనున్నారు.ఈ శిక్షణ కార్యక్రమం పూర్తిగా ఉచితమని, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. దరఖాస్తు, ఇతర వివరాల కోసం క్రాంతి 9951943656, 8712533273 నంబర్లను సంప్రదించాలని సూచించారు.